# మనజనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

సంపుటి : 6 సంచిక : 196 పేజీలు : 8 వెల : రూ.2/- మంగళవారం 11 ఆగస్టు 2026

Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


# డబుల్ ఇంజన్ స్పీడుతో ముందుకెళ్తున్నాం

**వైకాపాలా కాకుండా అభివృద్ధికే పెద్దపీట వేస్తున్నాం**

**రౌడీలను, గంజాయి బ్యాచ్‌లను కఠినంగా అణిచివేస్తాం**

**కలిదిండి సభలో సిఎం చంద్రబాబు ఉద్ఘాటన**



**ఏలూరు,మన జనప్రగతి ఆగస్టు 10:** డబుల్ ఇంజన్ స్పీడుతో ముందుకెళ్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సోమవారం ఏలూరు జిల్లాలోని కలిదిండిలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో పట్టాదార్ పాస్ పుస్తకాలను సీఎం పంపిణీ చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రజల ఉత్సాహం చూస్తుంటే, ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఎన్డీఏదే విజయమనిపిస్తోందని తెలిపారు. అటు కేంద్రం, ఇటు రాష్ట్రం డబుల్ ఇంజన్ స్పీడుతో ముందుకు పోతున్నామని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం పనులు పూర్తి చేసి ఆనందం పడుతుంటే.. గొడ&ఢలి పార్టీ ఏం చేస్తుందో చూస్తున్నామని అన్నారు. జగన్ బాబాయ్ వివేకానందరెడ్డిని చంపి, ఆ నేరం తనపై నెట్టి నారాసుర రక్త చరిత్ర అని పేపర్‌లో వేశారని ఆగ్రహించారు. రౌడీలను, గంజాయి బ్యాచ్‌లను అణిచివేస్తామని మిగతా2లో...



# మన కీర్తిపతాకను రెపరెపలాడించారు

**- కామన్‌వెల్త్ క్రీడాకారులకు ప్రధాని మోడీ అభినందనలు**

**న్యూఢిల్లీ,మన జనప్రగతి ఆగస్టు 10:** దేశ కీర్తిపతాకను అంతర్జాతీయ స్థాయిలో నిలిపిన క్రీడాకారులను ప్రధాని మోడీ అభినందించారు. మీ గెలుపు...మీకే కాదు..దేశానికి గర్వకారణమని వారిని ప్రశంసించారు. భారత బాక్సర్ లవ్లీనాపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రశంసల వర్షం కురిపించారు. కామన్వెల్త్ గేమ్స్‌లో పతకాలు సాధించిన అథ్లెట్లు ఆదివారం ప్రధానిని కలిసిన సంగతి తెలిసిందే. వారితో సరదాగా మాట్లాడిన మోదీ అథ్లెట్లకు లడ్డూలు తినిపించారు. ఈ సందర్భంగా బాక్సర్ లవ్లీనా.. గ్లాస్గోలో చేసిన పనిని ప్రధాని ప్రత్యేకంగా అభినందించారు. ఆ రెస్టరెంట్‌లో ఏం జరిగిందని మో ప్రశ్నించగా...అదేమీ చిన్న విషయం కాదని.. దేశమంతా సుదీర్ఘకాలం గుర్తు పెట్టుకుంటుందని ల్వీనా మిగతా2లో...




## ఫార్చ్యూన్ ఇండియాలో లోకేశ్‌పై కథనం

**కోటి కర్చు చేశారన్న ప్రచారం ఖండించిన ప్రభుత్వం**

# అమిత్ షా వివరణ ఇవ్వాల్సిందే

**● అప్పటి వరకు పార్లమెంట్‌లో ప్రతిష్టంభన తప్పదు ● హెచ్చరించిన ప్రియాంక, రాహుల్ గాంధీ**




**న్యూఢిల్లీ,మన జనప్రగతి ఆగస్టు 10:** పార్లమెంట్ మార్చ్ సందర్భంగా విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జ్ చేయడంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వివరణ ఇవ్వాలని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ పట్టుబడుతోంది. ప్రకటన వచ్చేవరకు పార్లమెంట్‌లో అధికార, ప్రతిపక్షాల మధ్య ప్రతిష్ఠంభన కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా తేల్చి చెప్పారు. సోమవారం పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో ప్రియాంక గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. 'కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటన ఇచ్చే వరకు పార్లమెంట్‌లో ప్రతిష్ఠంభన కొనసాగుతుంది' మిగతా2లో...




## గ్లోబల్ పర్యాటక పటంలో ఆంధ్రప్రదేశ్

● ఏపీ పర్యాటక రంగ అభివృద్ధికి గ్లోబల్ టూర్ ఆపరేటర్లు భాగస్వాములు కావాలని మంత్రి దుర్గేష్ పిలుపు ● గోదావరి పుష్కరాలు-2027కు అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం ● ఏపీలో పర్యాటక అవకాశాలపై ఐఏటీఓ సమావేశంలో ప్రత్యేక చర్చ ● పుష్కరాల నాటికి ఆధ్యాత్మిక సర్క్యూట్లు, పంచారామ క్షేత్రాల దర్శనం, సెప్టెంబరు 10 నుండి 13 వరకు విశాఖపట్నంలో ఐఏటీఓ వార్షిక సదస్సు



## పొగాకు రైతులకు ప్రభుత్వం అండ

**వడ్డీలేని రుణంగా 50 వేల చొప్పన అందిస్తాం**

**పొగాకు సాగు 80 మిలియన్ కిలోలకు కట్టడి చేయాలని నిర్ణయం**

**టొబాకో బోర్డు కార్యాలయంలో సమీక్షలో మంత్రి అచ్చన్నాయుడు**

**గుంటూరు,మన జనప్రగతి ఆగస్టు 10:** పొగాకు రైతులకు ఒక్కొక్కరికి రూ.50 వేలను వడ్డీ లేకుండా రుణం రూపంలో అందజేస్తామని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. రెండేళ్ల పాటు వడ్డీ లేకుండా రూ.50వేలు ఇస్తామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం తరఫున క్వింటాలుకు రూ.1000లను అందజేస్తామని తెలిపారు. పొగాకు కొన్న 9 రోజుల్లో రైతుల ఖాతాల్లో జమ చేసేలా చర్యలు మిగతా2లో...

## నేతన్నలందరికీ ఆర్థిక సాయం

**- మిగిలిన వారికి త్వరలో అందచేస్తాం: మంత్రి సవిత వెల్లడి**




**అమరావతి,మన జనప్రగతి ఆగస్టు 10:** సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నేతన్నల సేవలో పథకానికి ఇటీవలే శ్రీకారం చుట్టామని మంత్రి సవిత తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో నేతన్నల సేవలో పథకంపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంకా మిగిలిపోయిన అర్హులను గుర్తించి అందరికీ మిగతా2లో...

## ఈనెల 17 నుండి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు




## తెలంగాణలో ముగిసిన సర్ ప్రక్రియ

**- రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు**






## రిఫార్మ్స్ ఉత్సవ్‌పై కార్యాచరణ

**- ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్**

**హైదరాబాద్,మన జనప్రగతి ఆగస్టు 10:** భారత ప్రభుత్వ కేబినెట్ కార్యదర్శి డా. టి.వి. సోమనాథన్ సోమవారం అన్ని రాష్ట్రాలప్రధాన కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మిగతా2లో...

# డబుల్ ఇంజన్ స్పీడుతో ముందుకెళ్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

హెచ్చరించారు. ఒకప్పుడు కరెంటు లేని పరిస్థితి నుంచి ఈ రోజు సోలార్ పవర్ తయారు చేసుకునే పరిస్థితికి వచ్చామని తెలిపారు. ఏపీని స్వర్ణాంధ్రగా మార్చే క్రమంలో అడ్డు వచ్చేవారికి సహాయ నిరాకరణ చేయాలని అన్నారు. ఈ ఏడాది 80వ స్వాతంత్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఆ రోజు రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్చుడానికి ఒక సంకల్పం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొల్లేరు విషయంలో అన్ని విషయాలు జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని తెలిపారు. శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. స్వాతంత్ర్యం రాకముందు రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న వారికి పట్టాలు ఇచ్చారని ప్రస్తావించారు. అప్పటి సమస్యలు ఇప్పుడు పరిష్కారించామని సీఎం వెల్లడించారు. ఇంతకన్నా రాజకీయ జీవితంలో కావాల్సినదేముందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన పట్టాదార్ పాస్ పుస్తకాల్లో ఎవరి ఫొటో వేసుకోడానికి వీల్లేదని స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో వారు భూములు అడిగితే, ప్రజలు ఇవ్వకపోతే, ఆ భూములను 22ఏ లో పెట్టి ఇబ్బందులు పెట్టారని ధ్వజమెత్తారు. ఆయా సమస్యలు పరిష్కరిస్తే, ప్రజలు జేజేలు కొడతారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించకపోతే 151 సీట్ల పార్టీ ఏమైందో ప్రజలు చూశారని సీఎం చంద్రబాబు అన్నారు. తాను కూడా బటన్ నొక్కవచ్చని, పరదాల చాటున రావచ్చని, విమానంలో తిరిగి వెళ్లిపోవచ్చని కానీ జగన్ లాగా తాను చేయనని తెలిపారు. ఇలా చేస్తే ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయా అని ప్రశ్నించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 7700 గ్రామాల్లో 32 లక్షల 32 వేల పాస్ పుస్తకాలు ఇచ్చామని ప్రస్తావించారు. బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ఉపయోగించి పాస్ పుస్తకాలు చేయించామని తెలిపారు. దానిలోని వివరాలు ఎవరు మార్చలేరని అన్నారు. 9365 గ్రామాల్లో 68 లక్షల 64వేల పాస్ పుస్తకాలు ఇవ్వాలని తెలిపారు. రాబోయే ఏడు నెలల్లో వాటిని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామని పేర్కొన్నారు. రౌడీలను, గంజాయి బ్యాచ్‌లను అణిచివేస్తామని సీఎం వార్నింగ్ ఇచ్చారు. పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ గౌరవప్రదమైన కార్యక్రమమని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రతి ఒక్కరి ఆత్మగౌరవానికి సంబంధించిన కార్యక్రమమని చెప్పారు. కోటి మందికి పట్టాలు ఇచ్చేటప్పుడు అవినీతి జరుగుతుందని.. అది జరగకుండా ఉండాలనే గ్రామసభల్లో ఇచ్చామని ప్రస్తావించారు. ప్రజలు కూడా కుటుంబ వివాదాలు తగ్గించుకుని, లిటిగేషన్లు లేకుండా చూడాలని సూచించారు. తాను నాలుగోసారి సీఎంగా చేస్తున్నానని.. సీఎం పదవి తనకు కొత్తేమే కాదని చెప్పారు. అప్పటికన్నా స్పీడు పెంచానని తెలిపారు. టెక్నాలజీ కూడా పెంచామని వెల్లడించారు. ఈ జిల్లాలో ఎక్కడ చూసినా చేపల చెరువులు ఉంటాయని ప్రస్తావించారు.. తాగునీరు మాత్రం ఉండదని చెప్పారు. కైకలూరులో తాగునీటి ఎద్దడి నివారణకు రూ.36 కోట్లను మంజూరు చేశామని తెలిపారు. సూపర్ సిక్స్ అమలు చేశామని స్పష్టం చేశారు. గుంతలు లేని రోడ్లపై సజావుగా ప్రయాణం చేసేలా చేస్తామని వెల్లడించారు.ఇప్పటికే గడ్డు పరిస్థితులు అధిగమిస్తూ, ముందుకు పోతున్నామని చెప్పారు. ప్రపంచం అంతా ఆహారపు అలవాట్లు మారుతున్నాయని సీఎం చంద్రబాబు వివరించారు.. రౌడీయిజాన్ని పూర్తిగా అరికట్టామని స్పష్టం చేశారు. కొంతమంది పొగాకు రైతులు మంచి రేటు వస్తుందని ఎక్కువగా పంట వేశారని తెలిపారు. దానివల్ల రేటు తగ్గిందని.. తాము కేంద్రప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. దేవరపల్లిలో రైతులను పరామర్శించడానికి జగన్ వచ్చారని.. రైతుల పంటను తొక్కేశారని ఆగ్రహించారు. చొక్కాలు విప్పి విన్యాసాలు చేశారని.. బైకులతో జనాలను ఢీకొట్టారని మండిపడ్డారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు ఇవ్వకుండా 356 పిటిషన్లు వేశారని దుయ్యబట్టారు. కష్టపడి చదివిన వారికి ఉద్యోగాలు ఇస్తే.. సంవత్సరం తర్వాత వైసీపీ వారు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేస్తున్నారని ఆగ్రహించారు. వైసీపీకి వ్యతిరేకంగా కర్నూలులో ఆందోళన చేశారని.. అయినా వారికి సిగ్గుండాలని విమర్శించారు. ఈ రోజు మళ్లీ ఆందోళన చేస్తున్నారని మండిపడ్డారు. భోగాపురం విమానాశ్రయాన్ని తమ ప్రభుత్వం పూర్తి చేస్తే.. తామే చేశామని వైసీపీ నేతలు ఇప్పుడు చెప్పడం విడ్డూరంగా ఉందని సీఎం ఎద్దేవా చేశారు. పోలవరం, అమరావతి పూర్తి అయితే అది తామే చేశామంటారని విమర్శించారు.

# మన కీర్తిపతాకను రెపరెపలాడించారు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. కామన్వెల్త్ గేమ్స్‌లో మంచి ప్రదర్శన చేశాం. అది చివరి రోజు. చాలా సంతోషంగా గడపాల్సిన సందర్భం. అందుకోసం ఓ రెస్టరంట్‌కు వెళ్లాం. అయితే, మన మ్యాప్ సరిగా లేదని అనిపించింది. ఇదే విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లా. మార్పులు చేస్తామని చెప్పారు. సంబరాలు చేసుకుంటున్న సమయంలో మీరు మ్యాప్ ప్రాముఖ్యతను గుర్తించడం నిజంగా అభినందనీయం అని మోడీ అన్నారు.. ఆ వీడియో సాధారణమైంది కాదు. దేశ ప్రజలు సుదీర్ఘకాలం గుర్తుంచుకుంటారన్నారు. అసలేం జరిగిందంటే... గ్లాస్గోలోని ఓ రెస్టరెంట్‌కు లవ్లీనా తోపాటు కొందరు భారత అథ్లెట్లు డిన్నర్‌కు వెళ్లారు. అక్కడ ఉన్న హ్యాండ్ టవల్స్ పై భారత్ మ్యాప్ అసంపూర్తిగా ఉండటం లవ్లీనా గమనించింది. ఈశాన్య రాష్ట్రాలతోపాటు కశ్మీర్ పూర్తి భూభాగాలను ఆ చిత్రపటంలో చూపించక పోవడంతో సోషల్ మీడియా వేదికగా లవ్లీనా అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ తర్వాత రెస్టరంట్ క్షమాపణలు చెబుతూ ఓ ప్రకటనను జారీ చేసింది. అయితే, ఇది కావాలనే చేసిందని.. పొరపాటు కాదని అభిమానులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మరో బాక్సర్ నరేంద్ర బేర్వాల్ గతంలో తనకు పాక్ బాక్సర్‌తో ఎదురైన అనుభవాలను ప్రధానితో పంచుకున్నారు. 'పాకిస్థాన్ గురించి ఏ మాట్లాడినా నాకొక స్టోరీ గుర్తుకొస్తుంది సర్. అది 2015 మిలిటరీ గేమ్స్. నా ఫస్ట్ ఫైట్ పాకిస్థాన్ బాక్సర్‌తోనే. అప్పుడు ఉన్నతాధికారులు, సహచరులు ఒకటే చెప్పేవారు. పాక్ బాక్సర్ చేతిలో మాత్రం ఓడిపోవద్దని అనేవారు. ఆ మ్యాచ్‌లో వరుసగా రెండు రౌండ్లలో నేనే గెలిచా. మీరు 2014లో ప్రధానిగా వచ్చారు. మా ఆర్మీ కోచ్ పేరు కూడా నరేందర్ రాణా. దానిని ఉద్దేశిస్తూ సదరు పాక్ బాక్సర్ 'బ్రదర్ నీతో ఓ విషయం చెప్పాలను కుంటున్నా' అని అన్నాడు. సరే చెప్పు అని బదులిచ్చా. 'నీ పేరు నరేందర్. మీ కోచ్ పేరు నరేందర్. మీ ప్రధాని నరేంద్ర. నాకు ఇప్పట్నుంచి ఈ పేరు అంటేనే ఇష్టం ఉండదు ఇక' అని అన్నాడు' అని బాక్సర్ చెప్పాడు. ఆ మాటలకు ప్రధాని మోదీ గట్టిగా నవ్వేశారు.

# గ్లోబల్ పర్యాటక పటంలో ఆంధ్రప్రదేశ్

**న్యూఢిల్లీ, మన జనప్రగతి ఆగస్టు 10:** దేశంలోనే అత్యంత వైవిధ్యమైన పర్యాటక ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటిగా నిలుస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు, రాష్ట్రాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్ (ఐఏటీవో), ట్రావెల్ ట్రేడ్ భాగస్వాములు, హోటల్ రంగానికి చెందిన ప్రముఖులతో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ సోమవారం న్యూఢిల్లీలోని తాజ్ అంబాసిడర్ హోటల్ లో ఒక ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ..రాష్ట్రంలో అపారమైన పర్యాటక అవకాశాలు ఉన్నాయని, అధ్యాత్మిక, సాంస్కృతిక, చారిత్రక, తీరప్రాంత, ప్రకృతి, వెల్నెస్, క్రూయిజ్ టూరిజం విరాజిల్లుతోందన్నారు. కేంద్ర సహకారంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్ర పర్యాటకాభివృద్ధిని వివరిస్తూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెట్టుబడిదారుల అనుకూల పర్యాటక విధానాలు, మెరుగైన రవాణా వసతులను ఉపయోగించుకొని రాష్ట్రానికి వచ్చే పర్యాటకుల సంఖ్య, వారి బస సమయం మరియు ఖర్చును పెంచేలా వినూత్న టూర్ ప్లాన్లు, డెస్టినేషన్ ఆధారిత, అనుభవపూర్వక, సర్క్యూట్ ఆధారిత పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని దేశ విదేశీ టూర్ ఆపరేటర్లను మంత్రి దుర్గేష్ ఆహ్వానించారు. ట్రావెల్ రంగానికి చెందిన భాగస్వాములతో బలమైన సంబంధాలు అవసరమని పేర్కొన్నారు. డెస్టినేషన్ ఫెమిలియరైజేషన్ విజిట్లు, ప్రచార మద్దతు, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ మరియు ఇతర భాగస్వాముల సదుపాయాల కల్పన ద్వారా టూర్ ఆపరేటర్లకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ భేటీలో ప్రత్యేకించి 2027 జూన్ 26 నుండి జూలై 7 వరకు జరిగే గోదావరి పుష్కరాలు గురించి సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి 12 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ ఉత్సవాన్ని కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమంగానే కాకుండా గోదావరి తీరప్రాంత సంస్కృతి, సంప్రదాయాలు, హస్తకళలు, ఆహార సంస్కృతిని ప్రతిబింబించేలా నిర్వహించనున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో ఉన్న వందలాది ఘాట్లలో నిర్వహించే ఈ పుష్కరాలు పర్యాటక మరియు హోటల్ రంగ వ్యాపారాలకు సరికొత్త అవకాశాలను తెచ్చిపెడతాయని పేర్కొన్నారు.గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని ఆధ్యాత్మిక సర్క్యూట్లు, పంచారామ క్షేత్రాల దర్శనం, రివర్ క్రూయిజ్ అనుభవాలు, విలేజ్ అండ్ నేచర్ టూరిజం,జిఐ ఉత్పత్తుల పర్యటనలు, గ్రామీణ, ప్రకృతి ఆధారిత పర్యాటకం వంటి ప్రత్యేక ప్యాకేజీలను రూపొందించాలని టూర్ ఆపరేటర్లను మంత్రి దుర్గేష్ కోరారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటకరంగ అభివృద్ధికి ప్రైవేట్ భాగస్వాములు మరియు టూర్ ఆపరేటర్లకు కూటమి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం, ప్రచార మద్దతు అందిస్తామని మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. అనంతరం పాత్రికేయులతో జరిగిన సమావేశంలో ఏపీ పర్యాటక రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, పర్యాటక రంగంలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులకు సంబంధించిన పలు ప్రశ్నలకు మంత్రి దుర్గేష్ వివరణాత్మక సమాధానాలు ఇచ్చారు.ఈ సమావేశంలో ఐఏటీవో ప్రతినిధులు రవి గోసేన్, రాజ్‌నిష్ కైస్తా, రాజీవ్ మెహ్రా, సంజయ్ రజ్దన్, సునీల్ మిశ్రా, దీపక్ భట్నాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రైతులకు ప్రభుత్వం అండ

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంటామని చెప్పారు. వచ్చే ఏడాది పొగాకు సాగు 80 మిలియన్ కిలోలకు కట్టడి చేయాలని నిర్ణయించామని అన్నారు. దీన్ని కూడా రాజకీయం చేయాలని కొందరు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రిగా పని చేసిన గొడ్డలి పార్టీ అధినేత లేనిపోని విమర్శలు చేస్తున్నారని ఆగ్రహించారు.గుంటూరు జిల్లాలోని టోబాకో బోర్డు కార్యాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పొగాకు రైతుల సమస్యలు, ధరలు, కొనుగోళ్ల తీరుపై చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయులు, ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు, టోబాకో బోర్డు అధికారులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి హయాంలో పొగాకు ధరలు తగ్గినా, చేసిందేమీ లేదని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. జగన్ హయాంలో కేవలం 11 మిలియన్ కిలోలు మాత్రమే మార్క్‌ఫెడ్ ద్వారా కొన్నారని ప్రస్తావించారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడే పొగాకు రైతులకు మేలు జరిగిందని తెలిపారు. రైతులు ఈ విషయం గుర్తించాలని.. వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. పొగాకు నాణ్యత నిర్ధారణ కోసం ఐదుగురు సభ్యుల కమిటీ వేశామని వెల్లడించారు. గ్రేడ్ తక్కువని చెప్పి వ్యాపారులు ఇష్టారాజ్యంగా చేసేందుకు వీల్లేదని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# తెలంగాణలో ముగిసిన సర్ ప్రక్రియ

## - రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు

**హైదరాబాద్,మన జనప్రగతి ఆగస్టు 10:** తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎన్యూమరేషన్ ..సర్ పక్రియ ముగిసింది. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు తేల్చారు. తెలంగాణలో 73,95,954 మంది ఓటర్లను తొలగించినట్లు సమాచారం. ఇప్పటివరకు 2,64,30,494 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పక్రియ పూర్తయ్యింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 78.14 శాతం డిజిటలైజేషన్ నమోదైంది.అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 94.30 శాతం డిజిటలైజేషన్ పూర్తయ్యింది. ఆ తర్వాతి స్థానాల్లో మెదక్ 90.54 శాతం, సూర్యాపేట 90.43 శాతంతో ఉన్నాయి. ఇక, హైదరాబాద్ 27,74,687 ఎన్యూమరేషన్ ఫారాలతో 58.58 శాతం డిజిటలైజేషన్ పూర్తై చివరి స్థానంలో నిలిచింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 63.82 శాతం, రంగారెడ్డి జిల్లాలో 64.91 శాతం, కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో 89.45 శాతం, జగిత్యాల జిల్లాలో 89.60 శాతం డిజిటలైజేషన్ పూర్తయ్యింది. రెండు సార్లు గడువు పొడిగించినప్పటికీ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో డిజిటలైజేషన్ శాతం పెరగలేదు. కాగా, తెలంగాణలో సర్ పక్రియ పూర్తయినట్లు ఈనెల 12న సీఈవో ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. అలాగే, ఈ నెల 17న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల కానున్నట్లు సమాచారం. ఆ తర్వాత నెల రోజుల పాటు అభ్యంతరాల స్వీకరణ కొనసాగనుంది. అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా విడుదల కానుంది.

# ఫార్చ్యూన్ ఇండియాలో లోకేశ్‌పై కథనం

**అమరావతి,మన జనప్రగతి ఆగస్టు 10:** ఫార్చ్యూన్ ఇండియా పత్రికలో మంత్రి నారా లోకేశ్‌పై వ్యాసం కోసం కోటి రూపాయలకుపైగా ప్రభుత్వ ధనం ఖర్చు చేశారన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని ప్రభుత్వం స్పష్టం చేసింది. లోకేశ్‌పై తప్పుడు ప్రచారాన్ని ఖండించింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న జీవోకు, ఫార్చ్యూన్ ఇండియా కథనానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. 18-1-2025న జారీ చేసిన జీవో.. ప్రపంచ ఆర్థిక సదస్సులో ఏపీ పెట్టుబడి అవకాశాల ప్రచారం కోసం ఇచ్చిందని.. ఓ ఆంగ్ల ఛానల్‌కు చెల్లింపులు చేయాలని ఇచ్చిన ప్రభుత్వ ఆదేశాలే ఆ జీఓలో ఉన్నాయని ఏపీ సర్కార్ వెల్లడించింది.ఫార్చ్యూన్ ఇండియా, సిఎన్‌బిసి టివి రెండు వేర్వేరు సంస్థలని.. రెండింటికీ ఎలాంటి సంబంధం లేదని సర్కార్ వివరణ ఇచ్చింది. జీవోను వక్రీకరించి మంత్రి నారా లోకేశ్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించింది. ప్రజలకు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం అందించడం నేరమని హెచ్చరించింది. తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక జారీ చేసింది. తప్పుడు పోస్టులను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేస్తున్న వారిపైనా చట్టపరమైన చర్యలు తప్పవని ఏపీ ప్రభుత్వం స్పష్టీకరించింది.

# అమిత్ షా వివరణ ఇవ్వాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

అని అన్నారు. ఢిల్లీ ఘటనపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సమాధానం చెప్పి తీరాల్సిందేనని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. విద్యార్థులపై దాడి ఘటనపై ప్రకటన ఇవ్వడానికి ఆయన పార్లమెంట్‌కు రావాల్సిందేనని పట్టుబట్టారు. పోలీసుల దాడిలో యువతులు, మైనర్లు గాయపడ్డారని అన్నారు. కాల్పులపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు జరిపిన దాడిపై ఎందుకు మౌనంగా ఉంటున్నారంటూ కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఈ 'నేరం'పై ఆయన సమాధానం చెప్పాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రయాగ్‌రాజ్‌లో శనివారం జరిగిన 'ఛాత్రోంకీ గూంజ్' కార్యక్రమంలో ఓ విద్యార్థి నీట్‌కు సన్నద్ధమైన తాను సర్వం కోల్పోయానని, తనకు ఏ అవకాశాలు మిగల్లేదని ఆవేదనతో తెలిపాడని రాహుల్ వెల్లడించారు. దిల్లీలోని జంతర్ మంతర్‌వద్ద విద్యార్థుల ఆందోళన ముగిసి చాలా రోజులవుతునప్పటికీ ఇప్పటి వరకూ వారిపై పోలీసుల దాడికి సంబంధించి అమిత్ షా నోటి నుంచి ఒక్క మాట కూడా పెగల్లేదని రాహుల్ విమర్శించారు. మరోవైపు విద్యార్థులకు క్షమాపణ చెప్పడానికి బదులు వారిని క్షమిస్తున్నానంటూ ప్రధాని మోదీ తీరిక లేకుండా ఉన్నారని ఆక్షేపించారు.

## ఈనెల 17 నుండి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు

**అమరావతి,మన జనప్రగతి ఆగస్టు 10:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ఈనెల 17వ తేది నుండి జరగనున్నాయి. ఈమేరకు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేశారు. 17వ తేదీ ఉ.9గం.లకు అసెంబ్లీ భవనంలోని అసెంబ్లీ హాల్లో శాసన సభ సమావేశాలు ప్రారంభం అవుతాయి. అలాగే రాష్ట్ర శాసన మండలి సమావేశాలు ఈనెల 17వ తేది ఉ.10గం.లకు అసెంబ్లీ భవనంలోని కౌన్సిల్ హాల్లో ప్రారంభం అవుతాయని గవర్నర్ నోటిఫికేషన్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# నేతన్నలందరికీ ఆర్థిక సాయం

(మొదటి పేజీ తరువాయి)

రూ.25 వేల ఆర్థిక సాయం అందించాలని ఆదేశించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 71,536 మంది నేతన్నలకు రూ.25 వేల చొప్పున్న ఆర్థిక సాయం అందించామన్నారు. ఇంకా మిగిలిన అర్హులైన నేతన్నలకు కూడా ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. 13,678 మంది నేతన్నల సేవలో పథకానికి దరఖాస్తులు చేసుకున్నారని.. వారిలో అర్హులను గుర్తించి నేతన్నల నేస్తం పథకం వర్తింపజేస్తామని వెల్లడించారు. వారం రోజుల్లో మిగిలిపోయిన అర్హులకు కూడా రూ.25 వేల ఆర్థిక సాయంఅందిస్తామని మంత్రి అన్నారు. నేతన్నలకు ఆర్థిక మేలు కలుగజేయాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. 50 ఏళ్లు నిండిన 85,678 మంది చేనేతలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇస్తున్నామన్నారు. 62,541 మందికి నేతన్నల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి సవిత పేర్కొన్నారు. ఈ సమీక్షలో చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రిఫార్మ్ ఉత్సవ్‌పై కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపాదించిన 'రిఫార్మ్ ఉత్సవ్ కార్యక్రమం అమలు, కార్యాచరణపై రాష్ట్రాలకు వివరించారు.అక్టోబర్ 2026 నుంచి రిఫార్మ్ ఉత్సవ్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు కేబినెట్ కార్యదర్శి తెలిపారు. ప్రజల అభిప్రాయాలు, సూచనలను సేకరించి, వాటిని ఆచరణాత్మక సంస్కరణలుగా మార్చి, నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికతో అమలు చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.రిఫార్మ్ ఉత్సవ్‌ను మూడు దశల్లో అమలు చేయనున్నారు. మొదటి దశగా ఆగస్టు-సెప్టెంబర్ 2026లో సన్నాహక కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఇందులో పరిపాలనా వ్యవస్థ ఏర్పాటు, అధికారుల సెన్సిటైజేషన్, ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు ఉంటాయి. రెండో దశ అక్టోబర్-డిసెంబర్ 2026లో రిఫార్మ్ ఉత్సవ్గా నిర్వహించనున్నారు. ఇందులో జన్ మంథన్ కార్యక్రమం అక్టోబర్ 1 నుంచి 31 వరకు, విమర్శ్ జన్ సమాధాన్ కార్యక్రమాలు అక్టోబర్ 10 నుంచి నవంబర్ 30 వరకు నిర్వహించి, త్వరితగతిన అమలు చేయగల సంస్కరణలు, మధ్యకాలిక సంస్కరణలపై దృష్టి సారించనున్నారు. సంకల్ప సిద్ధి కార్యక్రమం అక్టోబర్ 10 నుంచి డిసెంబర్ 20 వరకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్నారు. మూడో దశగా డిసెంబర్ 28, 2026 నుంచి తదుపరి చర్యలు చేపట్టనున్నారు. ఇందులో నిర్మాణాత్మక సంస్కరణలపై నిరంతర పర్యవేక్షణ, తదుపరి చర్యలు మరియు సమర్పణ ఉంటాయి. రిఫార్మ్ ఉత్సవ్ అమలుకు ప్రతి రాష్ట్రంలో ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన స్టేట్ కోఆర్డినేటివ్ కమిటీ ఏర్పాటు చేయడంతో పాటు స్టేట్ నోడల్ ఆఫీసర్‌ను, జిల్లా స్థాయిలో నోడల్ అధికారులను నియమించనున్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో పాటు నవీన్ మిట్టల్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం

## - సర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు బదిలీలపై నిషేధం

**అమరావతి,మన జనప్రగతి ఆగస్టు 10:**ఏపీలో కీలక అధికారుల బదిలీలపై నిషేధాన్ని ప్రభుత్వం పొడిగించింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ పక్రియ నేపథ్యంలో ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. కీలక ప్రభుత్వ అధికారుల బదిలీలు, పోస్టింగులపై నిషేధాన్ని అక్టోబర్ 3 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో సర్ పక్రియ పూర్తయ్యే వరకు కీలక అధికారుల బదిలీలకు బ్రేక్ పడనుంది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు జులై 1, 2026 అర్హత తేదీగా నిర్ణయించారు. ఏపీలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం(ఈసీ) సవరించింది. దీని ప్రకారం, జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు ÷-లకెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరించనున్నారు. కెయిమ్స్, అభ్యంతరాల పరిష్కార పక్రియ సెప్టెంబర్ 28 వరకు కొనసాగనుంది. అక్టోబర్ 3న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. ఈసీ సవరించిన షెడ్యూల్ నేపథ్యంలో బదిలీల నిషేధాన్ని ఏపీ ప్రభుత్వం పొడిగించింది. ఈ నిర్ణయం ప్రకారం ఎన్నికల జాబితా సవరణకు సంబంధించిన కీలక అధికారులు అక్టోబర్ 3 వరకు అదే స్థానాల్లో కొనసాగాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఏపీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ పేరుతో జివో 1545 జారీ అయ్యింది.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

### - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 107 ఫిర్యాదులు:ఎస్పీ విక్రాంత్ పాటిల్.



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 10:**-ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.కర్నూల్ కొత్తపేటలో ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 107 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి,బాధితులకు న్యాయం చేస్తామని,సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా ,సిఐలు శివశంకర్,ఇస్మాయిల్ ,మస్తాన్ వలి లు పాల్గొన్నారు.

# బీజేపి నూతన కమిటీ ఎన్నిక..




**తొండూరు మన జనప్రగతి ఆగస్టు 10:**-భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో పులివెందుల నిర్వహించిన తొండూరు మండల సమావేశంలో భారతీయ జనతా యువ మోర్చా (బీజేపి )నూతన కమిటీని నియమించారు.తొండూరు మండల అధ్యక్షుడిగా యాడికి నరేంద్ర కుమార్ రెడ్డి, జనరల్ సెక్రటరీగా యాడికి వినయ్ కుమార్ రెడ్డి, సెక్రటరీగా కదిరి రమేష్ కుమార్ రెడ్డిలను నియమించారు. నూతనంగా నియమితులైన వారికి నాయకులు నియామక పత్రాలను అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ యువతను పార్టీ కార్యక్రమాల్లో మరింత చురుగ్గా భాగస్వామ్యం చేస్తూ, బీజేపీ బలోపేతానికి నూతన కమిటీ కృషి చేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో తొండూరు మండల నాయకులు అప్పయ్య నాయుడు, పులివెందులకు చెందిన కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి, విష్ణు యాదవ్, తొండూరు మండల ఇన్‌చార్జ్ శ్రీరాములు, జిల్లా సెక్రటరీ విజయలక్ష్మి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ లక్ష్మయ్య, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు వాజ్పేయ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత ప్రొద్దుటూరే లక్ష్యం..

### స్వచ్ఛ సంకల్ప దీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

### సభా ప్రాంగణాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్, పోలీసు అధికారులు



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి ఆగస్టు 10:**-ప్రొద్దుటూరు పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత ప్రొద్దుటూరుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ నెల ఆగస్టు 15న ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'స్వచ్ఛ సంకల్ప దీక్ష' కార్యక్రమానికి అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి మున్సిపల్ అంబిసెంట్ హైస్కూల్‌లో ఏర్పాటు చేయనున్న సభా ప్రాంగణాన్ని సోమవారం మున్సిపల్ కమిషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ పరిశీలించారు. ప్రొద్దుటూరు డీఎస్పీ కే. వెంకటేశ్వరరావు, ట్రాఫిక్ సీఐ భాస్కర్, 3 టౌన్ సీఐ రామాంజనేయులుతో కలిసి సభా ప్రాంగణంలో చేపట్టాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. ప్రధానంగా ప్రజల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భద్రతా చర్యలు, సభా ప్రాంగణం నిర్వహణ తదితర అంశాలపై అధికారులు చర్చించారు. కార్యక్రమానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆగస్టు 15న నిర్వహించనున్న స్వచ్ఛ సంకల్ప దీక్షను విజయవంతం చేసేందుకు మున్సిపల్, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేస్తూ అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదుల స్వీకరణ

### - సత్వర పరిష్కారానికి జిల్లా ఎస్పీ ఆదేశాలు



**కాకినాడ మన జనప్రగతి ఆగస్టు 10:**-జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, మొత్తం 56 ఫిర్యాదులను స్వీకరించారు . వాటిలో భూ తగాదాలు 24, కుటుంబ కలహాలు 10 మరియు ఇతర విభాగాలకు చెందినవి 22 గా గుర్తించబడ్డాయి.ఈ సందర్భంగా ఎస్పీ సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులను ఆదేశిస్తూ, "ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే, తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, 7 రోజుల లోపు విచారణ పూర్తిచేసి, తగిన పరిష్కారం చూపాలని, వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలని సూచించారు.ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను విన్న ఎస్పీ ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యమని, ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో కాకినాడ జిల్లా పోలీసులు పూర్తి నిబద్ధతతో పని చేస్తున్నారని ఫిర్యాదు దారులకు భరోసా ఇచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ఉండకూడదు

### పీజీఆర్ఎస్‌లో 'రీ-ఓపెన్', 'ఇంప్రాపర్ రెడ్రెసల్' కేసులు పూర్తిగా తగ్గాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి.



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 10:**-ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి అర్జీని అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారాలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుపై అధికారులు సత్వరంగా స్పందించి,పరిష్కరించాలని,అర్జీదారులకు అందించే ఎండార్స్‌మెంట్‌లు స్పష్టంగా, పూర్తి వివరాలతో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీపై తీసుకున్న చర్యలు, పరిష్కరించిన విధానం తదితర అంశాలను స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. వెంటనే పరిష్కరించడం సాధ్యం కాని సమస్యల విషయంలో అందుకు గల కారణాలను అర్జీదారులకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు.పీజీఆర్ఎస్‌లో నమోదవుతున్న 'రీ-ఓపెన్', 'ఇంప్రాపర్ రెడ్రెసల్' కేసులను పూర్తిగా తగ్గించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఒకసారి పరిష్కరించిన అర్జీ మళ్లీ రీ-ఓపెన్ అయ్యే పరిస్థితి రాకుండా, సమస్యకు సంబంధించిన అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం అందించాలని సూచించారు. నిబంధనల పరిధిలో సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అర్జీలను గడువు లోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, శివ ప్రసాద్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'నేషన్ బిల్డింగ్‌లో భాగస్వాములు'గా ప్రజల భాగస్వామ్యం

### ఆగస్టు 10 నుంచి 15 వరకు ప్రత్యేక కార్యక్రమాలు: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి




**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 10:**-స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని 'నేషన్ బిల్డింగ్‌లో భాగస్వాములు' అనే వినూత్న భావనతో ఆగస్టు 10 నుంచి 15వ తేదీ వరకు ప్రజలు, విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత, వివిధ వర్గాల భాగస్వామ్యంతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సంబంధిత అధికారులతో స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు.ఆగస్టు 13 నుంచి 15 వరకు ప్రతి ఇంటి వద్ద, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, దుకాణాలు, వాణిజ్య సంస్థల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఆగస్టు 14న జిల్లాలో భారీ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని, ప్రధాన కూడళ్లు, ప్రభుత్వ స్థలాలు, ముఖ్యమైన ప్రదేశాలతో పాటు ప్రజల ఇళ్ల వద్ద కూడా మొక్కలు నాటేలా ప్రోత్సహించాలని తెలిపారు.'అనే నేను' అనే భావనతో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, స్థానిక ఇన్‌ఫ్లుయెన్సర్లు, యువత దేశ నిర్మాణంలో తమ వంతు కృషిని వివరిస్తూ చిన్న వీడియోలను రూపొందించి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయాలని కలెక్టర్ సూచించారు. ఆగస్టు 14, 15 తేదీల్లో కలెక్టరేట్‌తో పాటు అన్ని ప్రభుత్వ భవనాలు, ప్రధాన ప్రజా ప్రదేశాలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లలో త్రివర్ణ విద్యుత్ అలంకరణ చేపట్టాలని ఆదేశించారు.ఆగస్టు 10 నుంచి 15 వరకు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులతో దేశ నిర్మాణంలో తమ పాత్రపై ప్రతిజ్ఞ చేయించాలని, భవిష్యత్ సమాజానికి తాము అందించగల సేవలపై విద్యార్థులు ఆలోచించేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. యువతను కూడా 'పార్ట్నర్ ఇన్ నేషన్ బిల్డింగ్' కార్యక్రమంలో భాగస్వాములను చేసి, వారు సమాజానికి అందిస్తున్న సేవలను వీడియోల రూపంలో ప్రచారం చేయాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# ప్రొద్దుటూరులో 'రెడ్‌బుక్ రాజ్యాంగం' అమలు - వైఎస్సార్‌సీపీ నేతల ఆరోపణ

### పోలీసుల అడ్డంకుల మధ్య వైఎస్సార్‌సీపీ శ్రేణుల నిరసన..!






**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి ఆగస్టు 10:**-ప్రొద్దుటూరులో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపేందుకు ప్రయత్నించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను పోలీసులు అడ్డుకోవడం దారుణమని ఆ పార్టీ నేతలు ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన అనంతరం స్థానిక గాంధీపార్క్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు నేతలు కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.వైఎస్సార్‌సీపీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు పోరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ.. డీఎస్సీ ఉద్యోగాల నియామకాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై సంబంధిత విద్యాశాఖ మంత్రి బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం సక్రమంగా అమలు చేయకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడుతోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన 'సూపర్ సిక్స్' హామీలు 'సూపర్ ఫ్లాప్' అయ్యాయని ఎద్దేవా చేశారు. 'తల్లికి వందనం' పథకం పేరుతో రాష్ట్ర ప్రజలను ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. చంద్రబాబు ప్రభుత్వ విధానాలపై ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. డీఎస్సీ వ్యవహారంపై తమ ఆరోపణలను కప్పిపుచ్చేందుకు మెగా డీఎస్సీలో ఉద్యోగాలు పొందిన వారిని బెదిరించి కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించినంత మాత్రాన వాస్తవం అబద్ధంగా మారదని వ్యాఖ్యానించారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ శ్రేణులను పోలీసులు అప్రజాస్వామికంగా అడ్డుకోవడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రెండు లక్షలకు పైగా సచివాలయ ఉద్యోగాలను పారదర్శకంగా భర్తీ చేశామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాల నియామకాల్లో అవకతవకలు ఉన్నాయని భావిస్తే సీబీఐ విచారణ జరిపించవచ్చన్నారు. డీఎస్సీ నియామకాల్లో ఎలాంటి అవినీతి జరగలేదని ప్రభుత్వం భావిస్తే, దమ్ముంటే సీబీఐ విచారణకు ఆదేశించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని బంగారు రెడ్డి సవాల్ చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళా నేతలు మాట్లాడుతూ.. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే పోలీసులతో అడ్డుకోవడం, కేసులు పెట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

# వెలుగు వివో ఏ చేతివాటం..రోడ్డెక్కిన డ్వాక్రా సంఘాల మహిళలు



**రామాపురం మన జనప్రగతి ఆగస్టు 10:**మండలంలోని నల్లగుట్ట పల్లి పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీ ఈవోకు సంబంధించి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర గ్రూపు సంబంధించి సభ్యులు సోమవారం వెలుగు సిబ్బంది విజయ చేతివాటంతో రోడ్డెక్కారు మహిళలు రోడ్డుపై నినాదాలుచేసి బైటాయించారు.తాము తీసుకున్న డబ్బులు పూర్తిగా చెల్లించామని మాకు మళ్ళీ అప్పులు చూపిస్తున్నారని వారు అన్నారు. ఇందులో కొన్ని నెలలు వసూలు చేసిన డబ్బులు ఆన్ మేటర్ విజయ్ సేతికి కట్టమని చెప్పగా ఆమె కట్టినట్టు చూపించి ఫోర్జరీ సంతకాలు సృష్టించి మమ్మల్ని మోసం చేసిందని సభ్యులు తెలిపారు. సభ్యులు ఇచ్చిన డబ్బులు బ్యాంకులో కట్టకుండా పోవడంతో అప్పు మాపై బ్యాంక్ అధికారులు చూపిస్తున్నారని తెలిపారు. డ్వాక్రా సంఘ సభ్యులు బ్యాంకులో అప్పు ఉన్న ఉన్నదన్న బాధతో సోమవారం సాయంకాలం సంఘం సభ్యులు రోడ్డెక్కి నినాదాలు చేశారు వెంటనే పోలీసులు వారిని న్యాయం చేస్తామని చెప్పడంతో వారు విరమించుకున్నారు. ఈ విషయంపై ఏపిఎం నిరంజన్ వివరణ కోరగా. బీసీ కాలనీ ఈవో సంబంధించి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర గ్రూప్ సభ్యులు 2003లో బ్యాంకు నందు లోన్ చేసుకున్నారు. తిరిగి లోను మహిళలు చెల్లించారని తిరిగి మళ్లీ లోన్ కోసం బ్యాంకు వద్దకు వెళ్లగా. బ్యాంక్ అధికారులు ఈ గ్రూప్ పై అప్పు ఉన్నాయని చెప్పడంతో మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారని. ప్రతినెల డబ్బులు సంఘం ద్వారా వసూలు చేసి వెలుగు సిబ్బంది ఆన్ మేటర్ విజయకు కట్టమని డబ్బులు ఇచ్చామని ఆమె కట్టకపోవడంతో బ్యాంకులో అప్పు ఏర్పడిందని సభ్యులు చెప్పినట్టు ఆయన తెలిపారు. ఈ సంఘం నందు శ్రీనిధి డబ్బులు లోన్ డబ్బులు కట్టవలసి ఉందని ఈ విషయంపై అన్నమయ్య జిల్లా పిడి నాగేశ్వరరావు విచారణ చేపడుతున్నారని ప్రస్తుతం ఈ గ్రూప్ పై ముగ్గురు సభ్యులను నియమించారని వారు కూడా విచారణ చేస్తున్నారని ఆయన తెలిపారు. వీ వో పరిధిలోనే 38 గ్రూపులకు సంబంధించిన ఇంకా పదిమంది సభ్యులను నియమించి త్వరగా పూర్తి పరిశీలించి విచారణ జరుపుతామన్నారు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక



## జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన పరిమళ జ్యోతి



**పోరుమామిళ్ల మన జనప్రగతి ఆగస్ట్ 10:**-కాశినాయన మండలం రెడ్డి కొట్టాల జెడ్పిహెచ్ పాఠశాల ఉపాధ్యాయుని బండి పరిమళ జ్యోతిని ఫిన్లాండ్ దేశంలో జరిగే ఉపాధ్యాయ శిక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేయడం జరిగింది. ఆమె ఆగస్టు 15న ఫిన్లాండ్ వెళ్ళనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం నుండి ఉత్తర్వులు అందుకున్నారు.ప్రాథమిక స్థాయిలో అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం, అభ్యాస నైపుణ్యాలను బలోపేతం చేయడానికి ఆగస్టు 17 నుండి 26వ తేదీ వరకు ఫిన్లాండ్ లోని తుర్కు యూనివర్సిటీ లో జరిగే ఎఫ్ఎల్ఎన్ శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొంటారు. 2025 సెప్టెంబర్ 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా బండి పరిమళ జ్యోతి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న విషయం విధితమే.కడప జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన పరిమళ జ్యోతిని జిల్లా విద్యాశాఖ అధికారి డా.శంషుద్దీన్, కాశి నాయన మండల విద్యాశాఖ అధికారులు మహమ్మద్ షఫీ, నిర్మల, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వాకా చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## 13న సిద్ధవటంలో మండల సర్వసభ్య సమావేశం



**సిద్ధవటం మన జనప్రగతి ఆగస్టు 10:**-సిద్ధవటం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని ఎంపీపీ సభాభవనంలో ఈ నెల 13న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఫణి రాజకుమారి తెలిపారు. ఎంపీపీ జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని శాఖల అధికారులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సింగిల్‌విండో అధ్యక్షులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.ఆయా శాఖలకు సంబంధించిన 90 రోజుల ప్రగతి నివేదికలను అధికారులు తప్పనిసరిగా సమావేశానికి తీసుకురావాలని ఎంపీడీవో తెలిపారు.

## మహిళా చట్టాలపై విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలి

- చెన్నూరు సిఐ చాంద్ బాషా



**చెన్నూరు మన జనప్రగతి ఆగస్టు 10:**-మహిళా చట్టాలపై విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలని చెన్నూరు సిఐ చాంద్ బాషా పేర్కొన్నారు, వైయస్సార్ కడప జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం సోమవారం చెన్నూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినిలకు చెన్నూరు సీఐ చాంద్ భాషా చెన్నూరు పోలీసులు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా సీఐ చాంద్ బాషా మహిళల సంరక్షణ కోసం ప్రభుత్వం అనేక చట్టాలు తీసుకువచ్చిందని విద్యార్థినిలకు వివరించారు, సైబర్ క్రైమ్ దిశా శక్తి అసాంఘిక కార్యకలాపాలు వంటి వాటిపై సవివరంగా విద్యార్థులకు తెలియజేశారు,ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే హెల్ప్ లైన్ నెంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు పోలీసులు విద్యార్థినిలు పాల్గొన్నారు,

## దర్గాహోన్నూరులో కూరగాయల మార్కెట్ ప్రారంభం

**బొమ్మనహాల్ మన జనప్రగతి ఆగస్టు 10:**-ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు బొమ్మనహాల్ మండల టీడీపీ నాయకులు తిమ్మరాజు,కొత్తపల్లి మల్లికార్జున సహకారంతో దర్గాహోన్నూరు గ్రామంలో స్థానిక నాయకులు అందరూ కలసి కూరగాయల మార్కెట్‌ను ప్రారంభించారు,ఈ సందర్భంగా మార్కెట్ ఏర్పాటుతో గ్రామ ప్రజలకు కూరగాయలు అందుబాటులోకి రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు,అనంతరం మాజీ సర్పంచ్ కేశప్ప మాట్లాడుతూ..మార్కెట్ ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు,మరియు నాయకులు తిమ్మరాజు కొత్తపల్లి మల్లికార్జున,అధికారులు, సబ్ ఇన్స్పెక్టర్ నబిరసుల్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గ్రామ ప్రజలు మార్కెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు,కార్యక్రమంలో విలేజ్ సెక్రటరీ అనిల్‌కుమార్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ మేనేజర్, మాజీ సర్పంచ్ కేశప్ప,ఎచ్.ఆనంద్,కుమ్మరి వన్నూరప్ప నాగప్ప,వాల్మీకి రామస్వామి, మహమ్మద్ రఫీ,ముక్కన్న, చెన్నప్ప,రాజు, హనుమంత రెడ్డి,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌తో పోరాడుతున్న చిన్నారికి అతికారి క్రిష్ణ ఆర్థిక సాయం

● త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష



**ఒంటిమిట్ట మన జనప్రగతి ఆగస్టు 10:**-క్యాన్సర్ మహమ్మారితో పోరాడుతున్న పదేళ్ల చిన్నారి జై కైలాష్ కుటుంబానికి జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త అతికారి కృష్ణ అండగా నిలిచారు. మండలంలోని కొత్తమాధవరం గ్రామానికి చెందిన జై కైలాష్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ వైద్య చికిత్సకు భారీగా ఖర్చవుతుండటంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న అతికారి కృష్ణ మానవతా దృక్పథంతో స్పందించారు. ఆయన సూచనల మేరకు సోమవారం జనసేన నాయకులు చిన్నారి ఇంటికి వెళ్లి కైలాష్‌ను పరామర్శించారు. అనంతరం చిన్నారి తల్లి లక్ష్మిప్రియకు రూ.20 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, జై కైలాష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆపద సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచిన అతికారి కృష్ణకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ప్రతినిధి దేరంగుల శ్రీకాంత్, జనసేన పార్టీ రాష్ట్ర చేనేత విభాగం వికాస కార్యదర్శి రాటాల రామయ్య, అవ్వారు రవిశంకర్, దాసరి వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఐవీపై ఐఈసీ అవగాహన



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 10:**-అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన ఐఈసీ పోస్టర్లను రాయచోటి ఆర్డీవో శ్రీనివాసులు ప్రారంభించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మరియు దిశా కార్యక్రమం సమన్వయంతో, ప్రజా చైతన్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదనపు అధికారి డాక్టర్ ఎల్. రాధిక మార్గదర్శకత్వంలో హెచ్‌ఐవీ నివారణ, హెచ్‌ఐవీ పరీక్షలు, సకాలంలో చికిత్స, చికిత్సా సేవలకు అనుసంధానం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు.అలాగే హెచ్‌ఐవీపై ప్రజల్లో ఉన్న అపోహలు, వివక్షను తొలగించి, బాధితులకు సామాజికంగా అండగా నిలవాల్సిన అవసరాన్ని వివరించనున్నారు.2026 ఆగస్టు 12 నుంచి అక్టోబర్ 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న "95:95:99" ఐఈసీ ప్రచార కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా చైతన్య సేవా సంఘం ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.చెన్నారెడ్డి, ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీమతి టి. స్వాతి, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది,ఐసీటీసీ కౌన్సిలర్ ఉమాదేవి, ఎల్‌డబ్ల్యూఎస్ సిబ్బంది హరి, అశ్వని పాల్గొన్నారు.

## పెన్నా నదిపై లింగంపల్లి వద్ద చెక్‌డ్యామ్ నిర్మించాలి: బండి జకరయ్య డిమాండ్



**కడప మన జనప్రగతి ఆగస్టు 10 :**- కడప నగర ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని పెన్నా నదిపై లింగంపల్లి వద్ద తక్షణమే చెక్‌డ్యామ్ నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ బండి జకరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం కడప కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ సెల్ హాల్‌లో ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీ శివరామిరెడ్డిని కలిసి బండి జకరయ్య వినతిపత్రం సమర్పించారు.లింగంపల్లి పరిసర ప్రాంతాల్లో పెన్నా నదిలో నీటి ప్రవాహం తగ్గిపోవడం, భూగర్భ జలాలు అడుగంటిపోవడం వల్ల బావులు ఎండిపోతున్నాయని ఆయన తెలిపారు. పెన్నా నదిపై లింగంపల్లి వద్ద చెక్‌డ్యామ్ నిర్మించడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేయడంతో పాటు భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉందన్నారు. తద్వారా కడప నగర ప్రజలకు తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.కడప నగర భవిష్యత్ తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రతిపాదనను ప్రభుత్వం, జిల్లా అధికారులు సానుకూలంగా పరిశీలించి, చెక్‌డ్యామ్ నిర్మాణానికి అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని బండి జకరయ్య కోరారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ సత్తార్, సుధాకర్,ఆసిఫ్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు: కమిషనర్ సత్యనారాయణ



**కాకినాడ మన జనప్రగతి ఆగస్టు 10:**-ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)లో అందిన అర్జీలను సత్వరమే పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ పాల్గొని అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ అగ్రివెన్స్ లో మొత్తం 9 మంది తమ అర్జీలను అందజేశారు. పబ్లిక్ హెల్త్ సంబంధించి 1 ,ఇంజినీరింగ్ విభాగానికి 1, రెవెన్యూ సంబంధించి 4,టౌన్ ప్లానింగ్కు 3, ,అర్జీలు అందాయి...ఈ సందర్భంగా కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌లో నమోదయ్యే ప్రజా సమస్యలను అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్,ఎస్ ఈ పి.వెంకట్రావు,హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్ ,మేనేజర్ శిరీష్ కుమార్,ఉద్యానవన శాఖ ఏడి శ్రీనివాసరావు,టిపిఎస్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు..

## విద్యుత్ శాఖ పేరుతో మోసపూరిత ఫోన్ కాల్స్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

● చెన్నూరు మండల విద్యుత్ అధికారి రామలింగారెడ్డి



**చెన్నూరు మన జనప్రగతి ఆగస్టు 10:**- విద్యుత్ శాఖ పేరుతో గుర్తు తెలియని వ్యక్తులు మోసపూరిత మోసాలకు పాల్పడుతున్నారని అటువంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని చెన్నూరు మండల విద్యుత్ శాఖ అధికారి రామలింగారెడ్డి తెలిపారు,సోమవారం చెన్నూర్ లో విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ శాఖ పేరుతో గుర్తుతెలియని వ్యక్తులు వినియోగదారులకు ఫోన్ చేసి, అధిక బిల్లులు వస్తున్నాయని, డబ్బులు చెల్లిస్తే మీటర్లు మారుస్తామని లేదా బిల్లులు తగ్గిస్తామని చెప్పి 5వేలు 10వేలు తదితర మొత్తాలను ఫోన్ పే యూపీఐ ద్వారా చెల్లించాలని కోరుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు.ఇలాంటి వ్యక్తుల మాటలు నమ్మి ఇప్పటికే కొంతమంది వినియోగదారులు డబ్బులు మోసపోయి నష్టపోయారని గుర్తు చేశారు,విద్యుత్ శాఖ అధికారులు మీటర్లు, బిల్లులు లేదా విద్యుత్ సేవల పేరుతో వ్యక్తిగత ఫోన్ కాల్స్ చేసి డబ్బులు చెల్లించాలని కోరరు అన్నారు,కాబట్టి గుర్తుతెలియని వ్యక్తులకు ఎటువంటి డబ్బులు చెల్లించవద్దు. అనుమానాస్పద ఫోన్ కాల్ లేదా వ్యక్తి ఎదురైతే వెంటనే సమీపంలోని విద్యుత్ శాఖ ఉద్యోగి/అధికారిని సంప్రదించి నిర్ధారించుకోవాలి.వినియోగదారులు ఓటిపి, యూపీఐ, ఫోన్ పే, పిన్ను బ్యాంకు వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు వెల్లడించ కూడదని సూచించారు,విద్యుత్ బిల్లులను ఫోన్ పే యూపీఐ ద్వారా తదితర అధికారిక డిజిటల్ చెల్లింపు మార్గాల ద్వారా మాత్రమే చెల్లించి, నగదు లావాదేవీలకు దూరంగా ఉండాలని కోరారు,చెన్నూరు మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, ఈ సమాచారాన్ని ఇతర వినియోగదారులకు కూడా తెలియజేయాలని కోరుతున్నాము.

## పెన్నమ్మకు జలహారతి..చీర సమర్పణ

**తాగునీటి కొరత లేకుండా చర్యలు..**

**నీటిని పొదుపుగా వినియోగించాలి: ఎమ్మెల్యే మాధవి రెడ్డి**



**సిద్ధవటం మన జనప్రగతి ఆగస్టు 10:**-పెన్నా నదిలోకి నీరు చేరడంతో కడప నగర ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డి, టీడీపీ రాయలసీమ కోఆర్డినేటర్ రెడ్డప్పగారి శ్రీనివాసుల రెడ్డి సోమవారం పెన్నమ్మకు జలహారతి పట్టి చీర సమర్పించారు. సిద్ధవటం మండలం లింగంపల్లి సమీపంలోని పెన్నా నది వద్ద వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ తక్కువ వర్షపాతం కారణంగా కడప నగర ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా గండికోట నుంచి మైలవరం జలాశయానికి నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. సుమారు ఐదు లక్షలకు పైగా జనాభా ఉన్న కడప నగరానికి తాగునీటి కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం బ్రహ్మసాగర్ నుంచి నీటిని తరలించే పనులకు టెండర్లు పూర్తిచేసి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు. టీడీపీ రాయలసీమ కోఆర్డినేటర్ శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ ప్రతి వర్షపు నీటి బొట్టును జలాశయాల్లోకి మళ్లించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. మైలవరం జలాశయం నుంచి 250 క్యూసెక్కుల తాగునీటిని ఆదినిమ్మాయపల్లె ద్వారా కేసీ కెనాల్‌లోకి, అక్కడి నుంచి పెన్నా నదిలోకి విడుదల చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో కడప నగర ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భవానీ ప్రసాద్, ఎస్‌ఈ చెన్నకేశవరెడ్డి, డీఈ విజయకుమార్‌రెడ్డి, ఏఈ అంజినీకుమార్, స్థానిక టీడీపీ నాయకులు పాలకొండయ్య, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక,కర్షక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాయచోటిలో నిరసన

**- మున్సిపల్ కార్యాలయం నుంచి అర్బన్ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ.**




**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 10:**-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, కర్షక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక, రైతు సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం రాయచోటిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. దేశవ్యాప్తంగా చేపట్టిన జైల్‌భరో, నిరసన కార్యక్రమాల్లో భాగంగా రాయచోటి మున్సిపల్ కార్యాలయం నుంచి అర్బన్ పోలీస్ స్టేషన్ వరకు కార్మికులు, రైతులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో నాయకులు ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ర్యాలీనుద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి మాట్లాడుతూ కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి కాపాడేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. రైతులపై పెరుగుతున్న సాగు ఖర్చులను తగ్గించి, ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు అందుబాటులో ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించి, పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కష్టాల కడలిలో ఉన్న రైతులకు రెండు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసి ఆదుకోవాలని రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలను అమలు చేయాలని, కార్మిక హక్కులను పరిరక్షించాలని కార్మిక సంఘాల నాయకులు ధర్నానుద్దేశించి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజలపై ఆర్థిక భారాన్ని పెంచే విధానాలను ఉపసంహరించుకోవాలని, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాలు దృష్టి సారించాలని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. రైతులు, కార్మికులు, కూలీలు, సామాన్య ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఐక్య ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం, ఎ ఐ టి యు సి, వివిధ కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాయచోటి ప్రాంతంలోని రైతులు, కార్మికులు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను కూడా నాయకులు ఈ సందర్భంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

# కడప నీటి ఎద్దడి నివారణకు పెన్నాలోకి 250 క్యూసెక్కుల నీరు



**కడప మన జనప్రగతి ఆగస్టు 10:**-కడప నగరంలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో నగర ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా మైలవరం నుంచి కేసీ కెనాల్ ద్వారా పెన్నా నదిలోకి 250 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా లింగంపల్లె వద్ద నిర్వహించిన జలహారతి కార్యక్రమంలో కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డెప్పగారి మాధవి, టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి పాల్గొని గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కడప నగర తాగునీటి అవసరాలకు రోజుకు 57 ఎంఎల్‌డీల నీరు అవసరం కాగా, ప్రస్తుతం 37 ఎంఎల్‌డీల నీరు మాత్రమే అందుబాటులో ఉందన్నారు. నీటి కొరతను అధిగమించేందుకు పెన్నా నదిలోని ఇన్‌ఫిల్ట్రేషన్ బావుల ద్వారా నగరానికి నిరంతరాయంగా నీటిని పంపింగ్ చేసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.అమృత్ పథకం కింద రూ.575 కోట్లతో బ్రహ్మసాగర్ నుంచి కడపకు నీటిని తీసుకువచ్చే పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు.ఈ పనులు రెండేళ్లలో పూర్తయితే కడప నగరానికి శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కారమవుతుందని పేర్కొన్నారు. రానున్న నెలల్లో ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించాలని, నగరంలో ఎక్కడా తాగునీటి కొరత ఏర్పడకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు, టీడీపీ నాయకులు మన్సూర్ అలీఖాన్, రెడ్డయ్య యాదవ్, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీపై ప్రతిపక్షాల అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దు

**● టిడిపి వేంపల్లి పట్టణ అధ్యక్షుడు నామ వేమ కుమార్**



**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 10:**-మెగా డీఎస్సీ నోటిఫికేషన్ పై ప్రతిపక్ష నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నవి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతలో గందరగోళం సృష్టించడమే వారి లక్ష్యంగా కనిపిస్తోంది వైసీపీ పార్టీ వారి మనుగడ కోసం ప్రభుత్వం పైన, ఉద్యోగాలు పొందిన నిరుద్యోగుల పైన ర్యాలీ లు నిర్వహించడం ప్రజాస్వామ్యం లో సిగ్గుచేటు అని టిడిపి పట్టణ అధ్యక్షుడు నామ వేమ కుమార్ అన్నారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ఖాళీలను భర్తీ చేయడం, నియామక ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడం పై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.డీఎస్సీ విషయంలో కూడా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వక్రీకరించి మాట్లాడటం ప్రతిపక్షాలకు తగదన్నారు.గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగ నియామకాల విషయంలో ఏం చేశారో ప్రజలకు తెలుసు అన్నారు.ఇప్పుడు నిరుద్యోగుల కోసం ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంటే వాటిని కూడా రాజకీయాలకు వాడుకోవడం సిగ్గుచేటు అన్నారు.డీఎస్సీ అభ్యర్థులు ప్రతిపక్షాల మాటలను నమ్మి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.ప్రభుత్వం అధికారికంగా ప్రకటించే నోటిఫికేషన్, మార్గదర్శకాలను మాత్రమే విశ్వసించాలన్నారు.యువత భవిష్యత్తుతో రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు డీఎస్సీపై అసత్య ప్రచారం చేసే వారికి ప్రజలే సరైన సమాధానం చెబుతారన్నారు.యువతకు ఉద్యోగాలు, రాష్ట్రానికి అభివృద్ధి, ఇదే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఆయన వివరించారు.

# కడప ఎయిర్‌పోర్టులో హజ్ యాత్రికులకు ఇమిగ్రేషన్ ఏర్పాటు చేయాలి

**- ఉలేమా అయిమ్మ కమిటీ వినతి**



**కడప మన జనప్రగతి ఆగస్టు 10:-** హజ్ యాత్రకు వెళ్లే యాత్రికుల సౌకర్యార్థం కడప విమానాశ్రయంలోనే ఇమిగ్రేషన్ సౌకర్యం ఏర్పాటు చేసి, కడప నుంచి నేరుగా జిద్దా ఎయిర్‌పోర్టుకు విమాన సర్వీసులు ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ ఉలేమా అయిమ్మ కమిటీ కోరింది. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కు జిల్లా కలెక్టర్ ద్వారా వినతిపత్రం సమర్పించారు. కడప ఎయిర్‌పోర్టు రాయలసీమ ప్రాంతానికి అనుకూలంగా ఉండటంతో కడపతో పాటు ఇతర జిల్లాల హజ్ యాత్రికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.అలాగే కడప హజ్ హౌస్‌ను వినియోగంలోకి తీసుకువచ్చి యాత్రికులకు వసతి కల్పించాలని, హజ్ అనంతరం విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణలు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మౌల్వీలు మహమ్మద్ అలీ బద్దాదీ, వలీల్లా హుస్సేనీ, నేమాతుల్లా, అబ్దుల్ రెహమాన్, ఫాక్రుద్దీన్, టీడీపీ నాయకులు అమీర్ బాబు, నజీర్ అహ్మద్, సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఆర్థిక భరోసా

**- లబ్ధిదారునికీ రూ.82 వేల చెక్కు పంపిణీ**




**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 10:**-సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఆర్థిక భరోసా గా నిలుస్తోందని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరబద్ర లు అన్నారు. సోమవారం టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ బిటెక్ రవి చేతుల మీదుగా లబ్ధిదారు ఆంజనేయులకు రూ. 82 వేల చెక్కును అందజేశారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం పెద్ద ఉపశమనంగా నిలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అత్యవసర వైద్య అవసరాలకు తక్షణ సహాయం అందించడం ద్వారా అనేక కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం టిడిపి కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీ మహమ్మద్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తుంగభద్ర నదిపై బ్రిడ్జి నిర్మించాలని కలెక్టర్‌కి జిల్లా కాంగ్రెస్ వినతి పత్రం



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఆగస్ట్ 10:**-కర్నూలు నగరం - గొందిపర్ల గ్రామం మధ్య తుంగభద్ర నదిపై శాశ్వత వంతెన నిర్మించాలని కోరుతూ సోమవారం ఉదయం కర్నూలు జిల్లా కలెక్టర్ గౌరవనీయులైన శ్రీమతి ఏ. సిరి గారికి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు, మరియు కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త అనంతరత్నమ్, కర్నూల్ నగర అధ్యక్షులు షేక్ జిలాని భాష మాట్లాడుతూ"కోడుమూరు నియోజకవర్గంలోని గొందిపర్ల, దొడ్డిపాడు, పూలతోట, దేవమాడ, కాసాపురం, తాండ్రపాడు, బైరాపురం, బస్సాపురం, పంచలింగాల తదితర 15 గ్రామాలకు చెందిన 40 వేల మంది ప్రజలకు కర్నూలు నగరమే జీవనాధారం. నది అడ్డంగా ఉండటంతో 15 కి.మీ. చుట్టి రావాల్సి వస్తోంది. నదిని నాటు పడవలు, టైర్ ట్యూబులపై దాటుతూ ఇప్పటికే అనేకమంది ప్రాణాలు కోల్పోయారు.1996లో దివంగత కాంగ్రెస్ నేత శ్రీ రాంభూపాల్ చౌదరి గారు నాబార్డ్ నిధులతో రూ. 60 కోట్లు మంజూరు చేసి శంకుస్థాపన చేసినా,నేటి వరకు బ్రిడ్జి నిర్మాణం కాలేదు. ఈ బ్రిడ్జి నిర్మిస్తే విద్యార్థులకు, ముఖ్యంగా ఆడపిల్లల చదువుకు, గర్భిణీలు, అత్యవసర రోగుల ప్రాణాలు కాపాడటానికి, రైతు కూలీలకు ఎంతో మేలు జరుగుతుంది.అంతేకాకుండా కర్నూలు నుండి జోగులాంబ దక్షిణ కాశీ పుణ్యక్షేత్రానికి ఉన్న 40 కి.మీ. దూరం, ఈ బ్రిడ్జితో 10 కి.మీ.కి తగ్గుతుంది. దీనివల్ల ఆధ్యాత్మిక పర్యాటకం పెరిగి ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది." అని తెలిపారు.జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ. సిరి సానుకూలంగా స్పందించారు. ఈ సమస్య చాలా ముఖ్యమైనదని, ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉందని అన్నారు. వెంటనే ఈ ప్రతిపాదనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ఉన్నతాధికారులతో చర్చించి బ్రిడ్జి మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ వసిభాష, డిసిసి నాయకులు పాట్రిక్ డేవిడ్, కర్నూలు మండల అధ్యక్షురాలు బొగ్గుల హైమావతి, సలోమి, పద్మావతి, గొందిపర్ల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# నేడు విబిజి-రామ్‌జీ పనులపై శిక్షణ



**బొమ్మనహాల్ మన జనప్రగతి ఆగస్టు10:**-స్థానిక మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఉదయం 11 గంటలకు వి.బి.జి.రామ్‌జీ పథకం కింద చేపట్టనున్న పనులపై నేడు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు,మండల ఏపీఓ లక్ష్మీకాంత్ బాయ్ తెలిపారు,ఈ సందర్భంగా పథకం కింద గ్రామాల్లో చేపట్టాల్సిన పనుల గుర్తింపు,పనుల ప్రణాళిక, అమలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై సిబ్బందికి ఈ సమావేశంలో అవగాహన కల్పించనున్నారు,గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉపయోగపడే పనులను గుర్తించి నాణ్యతతో పూర్తి చేసేలా సంబంధిత సిబ్బందికి సూచనలు ఇవ్వనున్నట్లు ఏపీఓ తెలిపారు,ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు,మరియు అధికారులు,సిబ్బంది హాజరు కావాలని కోరారు.

# సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ ఇవ్వాల్సిందే..

**- అనంతపురంలో వెటరన్ జర్నలిస్టుల ధర్నా**



**అనంతపురం మన జనప్రగతి ఆగస్టు 10:**-దేశంలోని 19 రాష్ట్రాల్లో అమలవుతున్న తరహాలోనే ఆంధ్రప్రదేశ్‌లోనూ సీనియర్ జర్నలిస్టులకు తక్షణమే గౌరవప్రదమైన పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వెటరన్ జర్నలిస్టులు ఆందోళన బాట పట్టారు. జిల్లా వెటరన్ జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం అనంతపురం నగరంలోని జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు.అనంతరం సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బాలకొండయ్యకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..ప్రజాస్వామ్య పరిరక్షణలో జీవితాలను అంకితం చేసి, ప్రజలకు నిరంతరం సమాచారాన్ని అందించిన సీనియర్ పాత్రికేయుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించడం బాధాకరమన్నారు. వయసు మీద పడిన జర్నలిస్టులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. **19 రాష్ట్రాల్లో అమలు..ఏపీలో ఎందుకు ఆలస్యం..?** దేశంలోని 19 రాష్ట్రాల్లో ఇప్పటికే సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకాలు అమలవుతున్నాయని, అదే తరహాలో ఆంధ్రప్రదేశ్‌లోనూ వెంటనే పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సేవలను గుర్తించి, వృద్ధాప్యంలో వారికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.వినతులు ఇచ్చినా స్పందన కరువుసీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, సమాచార శాఖ ఉన్నతాధికారులకు ఇప్పటికే పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా ఆశించిన స్థాయిలో స్పందన రాలేదని నాయకులు తెలిపారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఉద్యమ బాట పట్టాల్సి వచ్చిందన్నారు.డిమాండ్‌పై సానుకూల నిర్ణయం తీసుకోవాలివృద్ధాప్యంలో ఉన్న పాత్రికేయులకు పెన్షన్ పథకం ఎంతో అవసరమని, ప్రభుత్వం ఇకనైనా స్పందించి వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. తమ డిమాండ్‌ను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ ధర్నాలో వెటరన్ జర్నలిస్టులు, సీనియర్ పాత్రికేయులు, వివిధ జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వినతిపత్రాన్ని స్వీకరించిన సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బాలకొండయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

# వేంపల్లె రోడ్లు,డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి

**- ప్రజా దర్బార్‌లో బీటెక్ రవికి వినతిపత్రం అందజేసిన మహమ్మద్ షబ్బీర్.**



**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 10:-** వేంపల్లె పట్టణంలో రోడ్లు,డ్రైనేజీ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ అన్నారు. సోమవారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి మరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బీటెక్ రవి) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఆయన ఈ సమస్యలను ఇన్‌చార్జి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా మహమ్మద్ షబ్బీర్ మాట్లాడుతూవేంపల్లె పట్టణంలో పలు ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లు అధ్వానంగా మారడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పలుచోట్ల డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక మురుగునీరు రోడ్లపైకి వస్తుండటంతో ప్రజారోగ్యానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.వేంపల్లె పట్టణ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి, రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయించాలని బీటెక్ రవిని కోరినట్లు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇచ్చి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను బీటెక్ రవి సానుకూలంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు మహమ్మద్ షబ్బీర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలస్వామిరెడ్డి, రాష్ట్ర డైరెక్టర్లు మహబూబ్ బాషా, జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మాబు షరీఫ్, గంగాధర్‌రెడ్డితో పాటు వివిధ మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

# విషజ్వరాల నివారణకు దేవగిరిలో ఇంటింటా అవగాహన



**బొమ్మనహాల్ మన జనప్రగతి ఆగస్టు 10:**-మండల పరిధిలో దేవగిరి గ్రామం ఆర్‌డీటీ కాలనీలో ఇంటింటికీ వెళ్లి జ్వరాలు,లార్వా సర్వే నిర్వహించారు,కాలనీ ప్రజలకు విషజ్వరాలు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు,ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని,పాత్రలు,డ్రమ్ములు, పూలకుండీలు, కూలర్లు, పాత టైర్లు,పాడుబడ్డ రోళ్లు తదితర వాటిలో నీరు నిల్వ ఉంటే వెంటనే తొలగించాలని సూచించారు,పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని,దోమల వృద్ధికి అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు, సాయంత్రం వేళ వేపాకు పొగ వేసుకోవడంతో పాటు రాత్రి సమయంలో దోమతెరలు వినియోగించాలని సూచించారు, ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్,ఆశ కార్యకర్త లక్ష్మీదేవి,కాలనీ వాసులు పాల్గొన్నారు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
11- 08 - 2026

## భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్ఠాపనకు రూ.35,116 విరాళం

**- చాబాల గ్రామంలో ఆగస్టు 22,23 తేదీల్లో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం**



**వజ్రకరూరు మన జనప్రగతి ఆగస్టు 10:-**ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలో ఏర్పాటు చేయనున్న భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వశీకేరి గోపీనాథ్ కుటుంబ సభ్యులు రూ. 35,116 విరాళాన్ని అందజేశారు.వశీకేరి లింగమూర్తి చేతుల మీదుగా ఈ విరాళాన్ని కుటుంబ సభ్యులు వశీకేరి శివ, వశీకేరి రవి, వశీకేరి మల్లికార్జున, వశీకేరి రమేష్ కలిసి నిర్వాహకులకు అందజేశారు.చాబాల గ్రామంలో ఈ నెల ఆగస్టు 22, 23 తేదీల్లో భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గ్రామస్థులు, భక్తులు సహకరించాలని నిర్వాహకులుకోరారు.


## పకీరు పల్లెలో ఇంటింటికి కూటమి ప్రభుత్వం

**- కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి**



**కడప మన జనప్రగతి ఆగస్టు 10:-** కడప నగరంలోని 15 డివిజన్లో ఉన్న పక్కిరిపల్లెలో సోమవారం ఇంటింటికి కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలకు కడప ఎమ్మెల్యే మాధవరెడ్డి వివరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పకీరు పల్లెలో ఎన్నో ఏళ్ల నుంచి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు.సరైన రోడ్లు కానీ, కరెంటు కాని ,డ్రైనేజీ కానీ, గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆమె అన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే కొత్త రోడ్డుకు ప్రతిపాదన పంపామని తెలిపారు.సమాచాత్మకంగా ఉన్న ప్రాంతంలో కరెంటు పోల్స్ కొత్తవి బిగించడానికి అధికారులు ఆదేశించారు.వాటర్ ట్యాంక్ మరమ్మత్తుల కోసం అధికారులకు తెలిపారు ఎలాంటి సమస్యనైనా త్వరలో ప్రజల అవసరాలు తీరుస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ రాకెట్ చంద్ర,డివిజన్ ఇంచార్జి రెడ్డయ్య యాదవ్,కోటపాటి వినోద్ కుమార్ రెడ్డి,కృష్ణారెడ్డి,మన్సూర్ అలీ ఖాన్,పసుపులేటి మనోజ్ కుమార్, బోనం శిలాస్, చిట్టా శివారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మద్దూరి రాయుడు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లారీని వెనుక నుండి గుద్దిన కారు వ్యక్తి మృతి



**చెన్నూరు మన జనప్రగతి ఆగస్టు 10:-** హైదరాబాదు నుండి పుత్తూరుకు వెళుతున్న హ్యుందాయ్ వెన్యూ కారు చెన్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత టోల్గేట్ వద్ద ఆగివున్న లారీని వెనుకనుండి గుద్ది వ్యక్తి మృతి చెందాడు. హ్యుందాయ్ వెన్యూ కారులో ఐదుగురు ప్రయాణికులు ఉన్నారు.డ్రైవర్ కం ఓనర్ వెంకట శివకుమార్ రాజు మరియు వారి అమ్మగారు దాసర మంగమ్మ ఫ్రెంట్ సిటులో ఉండి సురక్షితంగా బయటపడ్డారు.వెనక సీటులో ప్రయాణిస్తున్న వారు,వారి దగ్గరే పనిచేస్తున్న ముగ్గురు బిహారీలు కార్మికులు.కారు ఢీ కొట్టిన కుదుపుకు వెనక సీటులో ఉన్న ముగ్గురిలో మధ్యలో కూర్చున్న పవన్ కోమన్ 48సం.లు అనే వ్యక్తి కారు ఢీ కొట్టిన కుదుపునకు ఫ్రెంట్ అద్దమునకు వచ్చి గుద్దుకొని అక్కడికక్కడే మరణించాడు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పోలీసులు నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. చెన్నూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## డీఎస్సీ అక్రమాలపై వైఎస్ఆర్సీపీ మండిపాటు

**పులివెందులలో భారీ నిరసన ర్యాలీ**

**నిరుద్యోగుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం**

**వై.యస్.ఆర్.సి.పి నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు రామ్‌లక్ష్మణ్ రెడ్డి**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 10:-**కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ పరీక్షల్లో తీవ్ర అక్రమాలు, అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల పట్టణంలో సోమవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీకి పులివెందుల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు రామ్‌లక్ష్మణ్ రెడ్డి,యువ నాయకులు రాజేష్,రాఘువేంద్ర రెడ్డి,నంద యువత,విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రామ్ లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ...నిరుద్యోగ యువత ఎంతో ఆశతో ఎదురుచూసిన డీఎస్సీ పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని పారదర్శకత లేకపోవడం వల్ల వేలాది మంది కష్టపడి చదివిన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను బొంద పెట్టి,ఇప్పుడు పరీక్షల పేరిట అక్రమాలకు పాల్పడుతూ యువత భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని డీఎస్సీ అక్రమాలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించ్చి నష్టపోయిన అర్హులైన అభ్యర్థులందరికీ న్యాయం జరిగే వరకు వైఎస్ఆర్సీపీ యువజన విభాగం పోరాటం ఆపదని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ ముఖ్య నాయకులు,నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,మండల అధ్యక్షులు,యువజన నాయకులు నాగేశ్వర రెడ్డి,మధు,రఫీ,పవన్, ప్రవీణ్,విద్యార్థి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డీఎస్సీ అభ్యర్థుల పోరాటానికి బివిఎస్ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బి.వి.సుబ్బారెడ్డి సంఘీభావం

**కూటమి ప్రభుత్వం డీఎస్సీ అక్రమాలపై తక్షణమే విచారణ జరిపించాలి**

**బివిఎస్ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బి.వి.సుబ్బారెడ్డి**



**పులివెందుల మన జనప్రగతి ఆగస్టు 10:-** కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ నియామక ప్రక్రియలో తీవ్ర అక్రమాలు జరిగాయని, బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడతామని బివిఎస్ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బి.వి.సుబ్బారెడ్డి స్పష్టం చేశారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.సతీష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పులివెందులలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీకి బివిఎస్ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బి.వి. సుబ్బారెడ్డి తన అనుచరులు మరియు సంస్థ సిబ్బందితో కలిసి పెద్ద ఎత్తున హాజరై పూర్తి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా బి.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ అభిమాన నాయకుని ఆశయాలకు అనుగుణంగా ప్రజా సమస్యలపై పోరాడుతున్న నేతలకు అండగా నిలవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.డీఎస్సీ అభ్యర్థులకు జరిగిన అన్యాయానికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.దగాపడ్డ డీఎస్సీ అభ్యర్థుల ఆక్రందనలను కూటమి ప్రభుత్వం తక్షణమే ఆలకించి,అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి అర్హులకు న్యాయం చేయాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో వైఎస్సార్సీపీ శ్రేణులు,పెద్ద ఎత్తున పాల్గొన్న డీఎస్సీ అభ్యర్థులు మరియు బివిఎస్ఆర్ ట్రాన్స్పోర్ట్ సిబ్బంది,మద్దతుదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత ప్రసవ సేవలను సద్వినియోగం చేసుకోవాలి..!

**వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సుభాషిణి**

**వేముల పీహెచ్‌సీలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్**

**గర్భిణులకు ఉచిత వైద్య పరీక్షలు..ఆరోగ్యంపై అవగాహన**



**వేముల మన జనప్రగతి ఆగస్టు 10:-**గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న ఉచిత ప్రసవ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సుభాషిణి సూచించారు. ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్‌లో భాగంగా సోమవారం వేముల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.ప్రతి నెల 9, 10 తేదీల్లో నిర్వహించే ఈ కార్యక్రమంలో గర్భిణుల ఆరోగ్య పరిస్థితిని వైద్య సిబ్బంది పరిశీలించారు.రక్తపోటు,రక్తంలో చక్కెర,హిమోగ్లోబిన్ తదితర పరీక్షలు నిర్వహించారు.రక్తహీనత నివారణకు ఐరన్, కాల్షియం, విటమిన్ మాత్రలను అందించడంతో పాటు అవసరమైన గర్భిణులకు ఐరన్ సుక్రోజ్‌ను అందించారు.గర్భిణులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం,రక్తహీనత నివారణ చర్యలు,ప్రమాదకర గర్భధారణ లక్షణాలు, ప్రభుత్వ ఆరోగ్య పథకాలు, చిన్నారులకు అందించాల్సిన టీకాలు,తల్లిపాల ప్రాధాన్యత,తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు, కిల్కారి సేవలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ సుభాషిణి మాట్లాడుతూ...గర్భిణులు గర్భధారణ ప్రారంభం నుంచే క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవ సేవలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్యుల సూచన మేరకు మాత్రమే సిజేరియన్ శస్త్రచికిత్స చేయించుకోవాలని,సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.కార్యక్రమంలో ఉప జిల్లా ఆరోగ్య విద్యాధికారి ఉషారాణి, పర్యవేక్షకులు విజయలక్ష్మి, రమేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, బహుళ ఆరోగ్య కార్యకర్త, కమ్యూనిటీ ఆరోగ్య అధికారి ప్రసన్న, ఆరోగ్య కార్యకర్త రాజేశ్వరి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిళ్లు దొంగ అరెస్ట్..16 ద్విచక్ర వాహనాలు స్వాధీనం





**కాకినాడ మన జనప్రగతి ఆగస్టు 10:-**మోటార్ సైకిళ్లు దొంగ ను అరెస్ట్ చేసి,అతని వద్ద నుంచి 16 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డాక్టర్ మహంతి కిషోర్ కుమార్ చెప్పారు. సోమవారం సాయంత్రం కాకినాడ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీ ఐ కె వీ ఎస్ సత్యనారాయణ తో కలిసి ఆయన వివరాలు వెల్లడించారు. జిల్లా ఎకాకినాడ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు దొంగతనం పై 5 కేసులు నమోదు అయ్యాయని వివరించారు. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాలు మేరకు ద్విచక్ర వాహనం లు దొంగతనం పై ప్రత్యేక నిఘా పెట్టామని అన్నారు. కాకినాడ పరిసర ప్రాంతాల తో పాటు పిఠాపురం పోలీసు స్టేషన్ లో కలిపి మొత్తం 6 కేసులు నమోదు అయ్యాయని వివరించారు. దీంతో ఎస్పీ బిందు మాధవ్ ప్రత్యేక దృష్టి పెట్టారని, తన పర్యవేక్షణలో ప్రత్యేక క్రైమ్ బృందాలు ఏర్పాటు చేసి, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితుడి కోసం ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.దీనిలో భాగంగా కాకినాడ అయోధ్యనగర్ ప్రాంతానికి చెందిన గార్లపాటి వెంకన్న ను సీ ఐ కె వీ ఎస్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎస్.ఐ వి.ఆంజనేయరాజు అరెస్ట్ చేశారని చెప్పారు.చెడు వ్యసనాలకు బానిసైన నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాలి అనే ఉద్దేశ్యం తో దొంగతనాలకు పాల్పడినట్లు విచారణ లో వెల్లడైందని అన్నారు. రద్దీగా ఉండే ప్రాంతాలను ఎంచుకుని దొంగతనాలకు పాల్పడ్డాడని చెప్పారు. నిందితుడు నుంచి కాకినాడ వన్ టౌన్ కు సంబంధించి 3, టూ టౌన్ 4, త్రీ టౌన్ 5, తిమ్మాపురం 2, పిఠాపురం స్టేషన్ కు సంబంధించి 2 ద్వి చక్ర వాహనాలు కలిపి మొత్తం 16 వాహనాలు స్వాధీనం చేసుకున్నామని అన్నారు.నిదితుడి నీ పట్టుకున్న సీ ఐ కె వీ ఎస్ సత్యనారాయణ, ఎస్ ఐ వి ఆంజనేయ రాజు, హెడ్ కానిస్టేబుల్ సతీష్, కానిస్టేబుల్ మురళీ రాజు తో పాటు దర్యాప్తు లో పాల్గొన్న క్రైమ్ సిబ్బందిని ఎస్పీ బిందు మాధవ్ అభినందించారు.

## హంద్రీనీవా కాలువ ద్వారా చెరువులకు నీరు విడుదల చేయాలి

**- ట్రైనీ జేసీని కలిసి రైతుల వినతి**



**ఉరవకొండ మన జనప్రగతి ఆగస్టు 10:-** హంద్రీనీవా కాలువ ద్వారా తమ ప్రాంతంలోని నాలుగు చెరువులకు నీటిని విడుదల చేయాలని కోరుతూ షేక్ సానిపల్లి తండా, లత్తవర తండా, రాచర్ల గ్రామాలకు చెందిన రైతులు సోమవారం ట్రైనీ జేసీని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ..తమ ప్రాంతంలోని నాలుగు చెరువులకు నీటిని అందించేందుకు దాదాపు ఎనిమిది సంవత్సరాల క్రితమే పిల్ల కాలువ నిర్మాణం చేపట్టినప్పటికీ, ఇప్పటివరకు హంద్రీనీవా నీటిని విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. పిల్ల కాలువ నిర్మాణం పూర్తయి ఇన్ని సంవత్సరాలు గడిచినా చెరువులకు నీరు ఎందుకు విడుదల చేయడం లేదని అధికారులను ప్రశ్నించారు.హంద్రీనీవా కాలువ ద్వారా నీటిని విడుదల చేసి నాలుగు చెరువులను నింపితే ఆయా గ్రామాల రైతులకు సాగునీటి సౌకర్యం కలగడంతో పాటు భూగర్భ జలాలు కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. రైతుల సమస్యను పరిశీలించి తక్షణమే చెరువులకు నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని ట్రైనీ జేసీని కోరారు.ఈ కార్యక్రమంలో ఎం.సుంకే నాయక్, ఉమాశంకర్ నాయక్,రమేష్ (జేసీబీ), రాజేష్ కుమార్ నాయక్,దేవేంద్ర నాయక్,ఎం.ఓబులేసు నాయక్ తదితర రైతులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి**

**పులివెందులలో 111 మంది లబ్ధిదారులకు**

**రూ.1.10 కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**పేద,మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండ**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 10:-** పేద,మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. అనారోగ్య సమస్యలు,వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్ ) ఎంతో ఊరటనిస్తోందని ఆయన తెలిపారు.సోమవారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బీటెక్ రవి,)తుంగభద్ర హై లెవెల్ కెనల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి పాల్గొని,111 మంది లబ్ధిదారులకు ఒకే విడతలో మొత్తం రూ.1,10,00,890 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్వయంగా పంపిణీ చేశారు.కష్టకాలంలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా నిలవడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బీటెక్ రవి,)తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తుగుంట్ల మధుసూదన్ రెడ్డి మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ...సమయానికి ఆర్థిక సహాయం అందించి తమను ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి,చెక్కులను అందించిన బీటెక్ రవికి లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలపడమే కాకుండా,ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయ నాలుగో వార్షికోత్సవం

- మైక్ సెట్ వితరణ,ఎంపీ అవినాష్ రెడ్డికి ఆహ్వానం





**పులివెందుల మన జనప్రగతి ఆగస్టు 10:-** పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు,చౌడమ్మ వీధిలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయ నాలుగో వార్షికోత్సవం మరియు జయంతి వేడుకలను ఈనెల 12వ తేదీ బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సర్వం సిద్ధం చేస్తోంది.ఈ సందర్భంగా సోమవారం ఆలయానికి సంబంధించి పలు ముఖ్య కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యుల కోరిక మేరకు మాజీ కౌన్సిలర్ కోడి రమణ ఆలయ మైక్ సెట్ ఖర్చుల నిమిత్తం రూ 20,000 ఆర్థిక సాయాన్ని వితరణగా ప్రకటించారు.సోమవారం రోజున ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి,మాజీ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి,రాయుడు,కనక ల సమక్షంలో ఈ నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా కోడి రమణ మాట్లాడుతూ తమ ఏరియాలో ఉన్న ఈ పురాతన ఆలయ వార్షికోత్సవ సమయాన అమ్మవారికి ఈ విధంగా సేవ చేసుకునే భాగ్యం కలగడం పట్ల తీవ్ర సంతోషం వ్యక్తం చేశారు.**ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి ఘన సత్కారం - వేడుకలకు ఆహ్వానం** వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు.శాలువా,పూలహారంతో ఆయనను ఘనంగా సత్కరించి ఆహ్వాన పత్రికను అందజేశారు.బుధవారం జరగబోయే వేడుకల్లో తప్పక పాల్గొనాలని కోరగా,ఎంపీ అవినాష్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ఉత్సవాల్లో ఖచ్చితంగా పాల్గొంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ అధ్యక్షుడు రాజేంద్ర, అర్చకులు మఠం ప్రవీణ్ స్వామి,దాసరి ఈశ్వరయ్య, చందు,రమేష్, రెడ్డి తదితర ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి: వైఎస్ అవినాష్ రెడ్డి

- డీఎస్సీ అవకతవకలకు మంత్రి నారా లోకేష్ బాధ్యత వహించాలి
- డీఎస్సీ అక్రమాలపై వైసీపీ ఆందోళన
- పోలీసుల లాఠీచార్జితో స్వల్ప ఉద్రిక్తత



**పులివెందుల మన జనప్రగతి ఆగస్టు 10:-** డీఎస్సీ నియామకాలలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డిలు డిమాండ్ చేశారు. ఈ వ్యవహారానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యత వహించి మంత్రి పదవికి రాజీనామా చేయాలని కోరారు.సోమవారం పులివెందుల పట్టణంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయానికి చేరుకుని ఆర్డీవో చిన్నయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రెండేళ్ల కూటమి పాలనలో నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.నిరుద్యోగ భృతి, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు కళాశాలలకు సకాలంలో జమ కాకపోవడంతో చదువు పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను ప్రభుత్వం అమలు చేయాలని, ఇప్పటికైనా కళ్లు తెరిచి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు కోరారు. **పోలీసుల లాఠీచార్జితో స్వల్ప ఉద్రిక్తత** డీఎస్సీ నియామకాలలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ వైసీపీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. వినతిపత్రం సమర్పించేందుకు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డితో పాటు 20 మందిని మాత్రమే ఆర్డీవో కార్యాలయంలోకి పోలీసులు అనుమతించారు. అయితే మరికొందరు వైసీపీ నాయకులు, కార్యకర్తలు కూడా కార్యాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు.ఈ క్రమంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్ ఆదేశాలతో పోలీసులు లాఠీచార్జి చేశారు. దీంతో అక్కడ కొద్దిసేపు స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. అనంతరం పరిస్థితిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీటీడీ జేఈవోగా ప్రభల గోపీనాథ్ బాధ్యతలు స్వీకరణ



**తిరుమల మన జనప్రగతి ఆగస్టు 10:-**టీటీడీ నూతన జేఈవో (వైద్యం, విద్య)గా నియమితులైన ప్రభల గోపీనాథ్ సోమవారం సాయంత్రం తిరుమల శ్రీవారి ఆలయంలో బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆలయ అధికారులతో పలు అంశాలపై మాట్లాడారు.టీటీడీ వైద్యం,విద్యా విభాగాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, బోర్డు సెల్ డిప్యూటీ ఈవో ప్రశాంతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# నెరబైలులో ఏనుగుల పరిరక్షణపై అవగాహన

**విద్యార్థులతో అవగాహన ర్యాలీ చిత్రలేఖన పోటీలు**

**భాకరాపేట రేంజ్‌లో 38 ఏనుగులు..ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**



**యర్రవారిపాలెం మన జనప్రగతి ఆగస్టు 10:-**ప్రపంచ ఏనుగుల దినోత్సవం సందర్భంగా భాకరాపేట రేంజ్ పరిధిలోని నెరబైలు జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో ఏనుగుల పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అటవీ క్షేత్రాధికారి ఎన్.వెంకటరమణ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏనుగుల ప్రాముఖ్యత,సంరక్షణ, వాటి సంచారం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.అనంతరం విద్యార్థులతో గ్రామంలో ఫ్లెక్సీలు, ప్లకార్డులు ప్రదర్శిస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు.భాకరాపేట రేంజ్ పరిధిలో ప్రస్తుతం సుమారు 38 ఏనుగులు సంచరిస్తున్నాయని ఎన్. వెంకటరమణ తెలిపారు.ఏనుగులు సంచరించే గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రాత్రివేళల్లో పంట పొలాల వద్దకు వెళ్లరాదని,అటవీ సమీపంలో తెల్లని దుస్తులతో తిరగకూడదని హెచ్చరించారు.గొర్రెలు, పశువుల కాపరులు కూడా అడవిలోకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. పంటలను రక్షించుకునేందుకు విద్యుత్ తీగలు అమర్చడం చట్టవిరుద్ధమని తెలిపారు.ఏనుగులు కనిపిస్తే వాటిని తరిమేందుకు ప్రయత్నించకుండా సురక్షిత దూరంలో ఉండి వెంటనే అటవీ శాఖకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజలు అటవీ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ ఏనుగుల సంరక్షణకు సహకరించాలని ఎన్. వెంకటరమణ కోరారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అటవీ, పోలీస్, విద్యుత్ శాఖ అధికారులు, ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనగణనను సమగ్రంగా చేపట్టాలి: తహశీల్దారు శివశంకర్ రెడ్డి




**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 10:-**జిల్లా జనగణనను సమగ్రంగా చేపట్టాలని తాహసిల్దారు జల్లా శివశంకర్ రెడ్డి, ఎంపిడిఓ కుళాయమ్మలు పేర్కొన్నారు. సోమవారం స్థానిక వైఎస్ఆర్ సభా భవనంలో జనగణన హ్యాండ్‌బుక్‌పై వేంపల్లె, వివిఎన్ పల్లె, చక్రాయపేట మండలాల్లో పని చేస్తున్న విఆర్ఓలు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీరు, రహదారులు, వైద్యం, పారిశుద్ధ్యం తో పాటు మౌలిక వసతులకు సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, కచ్చితమైన సమాచారాన్ని సేకరించి నివేదికలు సిద్ధం చేయాలని తెలిపారు. జనగణన హ్యాండ్‌బుక్‌లో పొందుపరిచే వివరాలు, సమాచార నమోదు, గణాంకాల నిర్వహణకు సంబంధించి విఆర్ఓలకు, పంచాయతీ కార్యదర్శులకు తెలియ జేశారు. జనగణనకు సంబంధించిన సమాచార సేకరణలో పక్క సమాచారాన్ని , పారదర్శకత పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.సమగ్రంగా సేకరించి వివరాలను నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు సకాలంలో అందజేయాలని కోరారు. మూడు మండలాల నుంచి శిక్షణకు వచ్చిన 47 మంది సిబ్బందికి జనగణన సంబంధించి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల్లోని అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఉన్న పులివెందులను డిస్టర్బ్ చేయొద్దు

**రాజకీయ స్వార్థం కోసం అలజడులు సరికాదు**

**అసమర్థ పాలన చేసిన వైకాపాకు డీఎస్సీపై మాట్లాడే నైతిక అర్హత లేదు**

**పులివెందుల టీడీపీ నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి**




**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 10:-**వైకాపా స్వార్థ ప్రయోజనాల కోసం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందులలో అలజడులు సరికాదని, కూటమి ప్రభుత్వం పారదర్శకంగానే డీఎస్సీ ఫలితాలను ప్రకటించడం జరిగిందని పులివెందుల టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి పేర్కొన్నారు.సోమవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న పులివెందుల వాతావరణాన్ని దయచేసి డిస్టర్బ్ చేయొద్దని నిరసన సందర్భంగా పోలీసులతో ఘర్షణలకు దిగడం సరికాదని,కూటమి ప్రభుత్వం పారదర్శకంగా ఆన్‌లైన్‌లో డీఎస్సీ నిర్వహించి 16 వేల మందికి ఉద్యోగ నియామకాలు చేపట్టటం పట్ల హైకోర్టు కూడా క్లీన్ చిట్ ఇచ్చిందని,ఐదేళ్ల వైకాపా పాలనలో ఒక్క డీఎస్సీ అయినా నిర్వహించలేకపోవడం మీ అసమర్థతకు నిదర్శనమని, అసలు డీఎస్సీ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు.ఎంతో పారదర్శకంగా జరిగిన పరీక్షను,కేంద్రంలో జరిగిన నీట్ వ్యవహారంతో ముడిపెట్టి నారా లోకేష్ రాజీనామా అడగడం హాస్యాస్పదమన్నారు. మున్సిపల్ అధికారుల ద్వారా స్కూల్స్ (నలంద, తపస్య,శ్రీ చైతన్య) యాజమాన్యాలను బెదిరించి,అమాయకులైన మైనర్ విద్యార్థులను మీ ధర్నాలకు తీసుకురావడం చాలా నీచమైన చర్య అని మీ ధర్నాలలో ఉన్నది కేవలం మీ పార్టీ కార్యకర్తలే తప్ప, నిజమైన నిరుద్యోగులు ఒక్కరు కూడా లేరని,మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే వర్షాభావంతో నష్టపోయిన రైతులకు ఇన్సూరెన్స్ ఇప్పించేందుకు కృషి చేయాలని అదేవిధంగా పెండింగ్ లో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాలని,ఢిల్లీలో నితిన్ గడ్కరీ ని కలిసినప్పుడు పర్మిషన్ వచ్చిన రోడ్ల గురించి అడగడం కాదు కొత్త రోడ్ల కోసం అడుగు మన పులివెందుల (రాయలాపురం - తిమ్మాపురం క్రాస్) ఫోర్ లేన్ రోడ్డు కోసం అభ్యర్థించాలని,ప్రజలను కేవలం ఓటు బ్యాంకులా చూడటం మానేసి,నిజమైన అభివృద్ధి పై దృష్టి సారించి తమ విశ్వసనీయతను చాటి చెప్పాలన్నారు.



# లండన్‌లో మంత్రి నారాయణ బృందం పర్యటన

**విజయవాడ మన జనప్రగతి, ఆగస్టు 10:-**

అమరావతిలో నిర్మిస్తున్న ఐకానిక్ భవనాల తుది డిజైన్లపై చర్చించేందుకు మంత్రి నారాయణ నేతృత్వంలోని అధికారుల బృందం లండన్‌లో పర్యటించింది. ఫోస్టర్ అండ్ పార్ట్‌నర్స్ కార్యాలయంలో హఫీజ్ కాంట్రాక్టర్స్, ఎల్అండ్‌టీ ప్రతినిధులతో మంత్రి సమావేశమయ్యారు.అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ టవర్ల ఫసాడ్ డిజైన్లతో పాటు నిర్మాణ పనుల పురోగతి, తదుపరి దశలపై చర్చించారు. అసెంబ్లీ భవనం పైభాగంలో నిర్మించనున్న ఎత్తైన టవర్ డిజైన్‌పై ప్రత్యేకంగా సమీక్షించారు. టవర్ నిర్మాణంపై ఎల్అండ్‌టీ ప్రతినిధులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. టవర్‌ను పర్యాటక ఆకర్షణగా తీర్చిదిద్దే అంశంపైనా చర్చ జరిగింది.మంత్రి వెంట సీఆర్‌డీఏ కమిషనర్ విజయరామరాజు, అడిషనల్ కమిషనర్ అభిషేక్ కుమార్, చీఫ్ ఇంజినీర్లు ఉన్నారు.

# ఎఫ్‌సీవీ పొగాకు రైతుకు నష్టం రానివ్వం: మంత్రి అచ్చెన్నాయుడు




**గుంటూరు,మన జనప్రగతి ఆగస్టు 10:-** ఎఫ్‌సీవీ పొగాకు రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గుంటూరులో పొగాకు కొనుగోళ్లు, ధరలు, రైతుల సమస్యలపై అధికారులు, కంపెనీల ప్రతినిధులు, రైతులతో సమావేశం నిర్వహించారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రేపటి నుంచి పొగాకు కొనుగోళ్లు జరగాలని మంత్రి స్పష్టం చేశారు. బ్రైట్ గ్రేడ్‌కు కిలో రూ.230, మీడియం గ్రేడ్‌కు రూ.190, ఆఫ్‌స్టైల్‌కు రూ.130, లో గ్రేడ్‌కు రూ.110 చొప్పున కనీస ధరలు నిర్ణయించినట్లు తెలిపారు. నిబంధనలు పాటించని కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి అర్హత కలిగిన పొగాకు రైతుకు రూ.50 వేల చొప్పున రెండేళ్లపాటు వడ్డీలేని రుణం అందించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఆఫ్‌స్టైల్, లో గ్రేడ్ పొగాకుకు కిలోకు రూ.10 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక సాయం అందించనుందని తెలిపారు.భవిష్యత్తులో అధిక ఉత్పత్తితో ధరలు పడిపోకుండా వచ్చే సీజన్‌లో 80 మిలియన్ కేజీలకు మించి పొగాకు సాగు చేయకుండా నియంత్రణ చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. రైతులకు నష్టం రాకుండా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం, పొగాకు బోర్డు సమన్వయంతో చర్యలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# వారం రోజుల్లో మిగిలిన నేతన్నలకు 'నేతన్న సేవలో'




**అమరావతి, మన జనప్రగతి ఆగస్టు 10:-** అర్హులైన నేతన్నలందరికీ 'నేతన్న సేవలో' పథకం కింద రూ.25 వేల ఆర్థిక సాయం వారం రోజుల్లో అందిస్తామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు.ఇప్పటికే 71,536 మంది నేతన్నలకు రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందించామని చెప్పారు. తాజాగా 13,678 దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిశీలించి అర్హులను గుర్తించి సాయం అందిస్తామని వెల్లడించారు.అర్హులైన ఏ నేతన్నకూ ఆర్థిక సాయం అందలేదనే ఫిర్యాదు రాకూడదని అధికారులను మంత్రి ఆదేశించారు. చేనేత రంగ అభివృద్ధితో పాటు నేతన్నల ఆర్థిక సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.రాష్ట్రంలో 50 ఏళ్లు నిండిన 85,678 మంది చేనేత కార్మికులకు నెలకు రూ.4 వేల చొప్పున ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, 62,541 చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు.

మనజనప్రగతి

11- 08 - 2026

# కడపలో బైక్ స్టంట్స్‌పై పోలీసుల ఉక్కుపాదం

**40 మోటార్‌సైకిళ్లు స్వాధీనం**

**50 మంది యువకుల వివరాల సేకరణ**

**మైనర్లు 30 మంది.. తల్లిదండ్రులకు కౌన్సెలింగ్**



**కడప,మన జనప్రగతి ఆగస్టు 10:-** ప్రజా రహదారులపై ప్రమాదకరమైన మోటార్‌సైకిల్ స్టంట్స్‌కు పాల్పడుతున్న యువకులపై కడప ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు సుమారు 40 మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తెలిపారు.సోమవారం కడప ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్‌లలో లభించిన ఫోటోలు, వీడియోల ఆధారంగా స్టంట్స్‌కు పాల్పడుతున్న యువకులను గుర్తించినట్లు తెలిపారు. విచారణలో సుమారు 50 మంది యువకుల వివరాలను సేకరించామని, వారిలో 30 మంది మైనర్లు ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు.మోటార్‌సైకిల్ ముందు చక్రాన్ని గాల్లోకి లేపి నడపడం, వెనుక చక్రాన్ని గాల్లోకి లేపి నడపడం వంటి ప్రమాదకర స్టంట్స్‌కు పాల్పడుతున్నట్లు గుర్తించినట్లు ఎస్పీ తెలిపారు. కొందరు సైలెన్సర్లను అక్రమంగా మార్పులు చేసి భారీ శబ్దాలు, మంటలు వచ్చేలా వాహనాలను మార్చి స్టంట్స్ చేస్తున్నట్లు వెల్లడించారు.ఇలాంటి ప్రమాదకర విన్యాసాల వల్ల ప్రాణనష్టం, తీవ్ర గాయాలు సంభవించే అవకాశముందని, పాదచారులు, ఇతర వాహనదారుల భద్రతకు ముప్పు ఏర్పడుతుందని ఎస్పీ హెచ్చరించారు. యువకులకు స్టంట్స్‌లో శిక్షణ ఇస్తున్న పలువురిని కూడా గుర్తించినట్లు తెలిపారు.మైనర్లను ప్రమాదకర కార్యకలాపాలకు దూరంగా ఉంచేందుకు వారి తల్లిదండ్రులు, సంరక్షకులకు కౌన్సెలింగ్ ఇస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. ప్రజా రహదారులపై ప్రమాదకర స్టంట్స్, వాహనాల అక్రమ మార్పులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పిల్లల కార్యకలాపాలపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని, రహదారులపై ప్రమాదకర స్టంట్స్ చేస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, ప్రజా రహదారులపై ప్రమాదకర బైక్ స్టంట్స్‌కు స్థానం లేదని స్పష్టం చేశారు.

# విద్యార్థులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

**• ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ విజయ్ ప్రకాష్**



**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 10:-** ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయి ట్రిపుల్ ఐటీలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు కొత్త కొత్త ఆలోచనలతో వ్యాపారాన్ని ప్రారంభించి ప్రపంచ స్థాయిలో గుర్తింపు వచ్చేలాగ పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ విజయ్ ప్రకాష్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లో ఆర్జీయూకేటీ ఆధ్వర్యంలో స్టార్ట్ అప్ కడప - ఎంటర్ ప్రెన్యూర్ షిఫ్ ఎకో సిస్టం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు కడప కలెక్టరేట్ కార్యాలయం నుండి స్టార్ట్ అప్ కడప - ఎంటర్ ప్రెన్యూర్ షిఫ్ ఎకో సిస్టం ప్రతినిధి గోవర్ధన్ హజరైనారు. ఈసందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ...వినూత్నమైన ఆలోచనలతో విద్యార్థులు కొత్త వ్యాపారాన్ని సృష్టించాలని కోరారు.పారిశ్రామికులుగా ఎదిగి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించి మంచి గుర్తింపు పొందాలని కోరారు. పారిశ్రామిక రంగంలో జరిగే ఆర్థిక నష్టాలను ధైర్యంగా ఎదుర్కోని నాయకత్వ లక్షణాలు పెంపోందించు కోవాలని కోరారు. ప్రతి విద్యార్థి సాంకేతికను ఉపయోగించుకోవాలని కోరారు. తక్కువ సమయంలో ఎక్కువ మందికి సేవలను అందించే విధంగా విస్తరించాలని కోరారు. నేటి యువతరం ఒక ఉద్యోగిగా కాకుండా ఉద్యోగాలను సృష్టించే పారిశ్రామిక వేత్తలుగా మారాలని కోరారు. కొత్త కొత్త ఆలోచనలను ఆచరణ రూపంలో పెట్టడానికి తగిన సహాయ సహకారాలు, ఆర్థిక సహాయాన్ని అందిపుచ్చుకొనే మార్గాలపై అవగాహన కల్పించారు.భారత దేశం ఖ్యాతిని ప్రపంచ నలుమూలల వ్యాప్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి డాక్టర్ పెనుకొండ. రవికుమార్, డీన్ అకాడమిక్స్ డి. రమేష్ కైలాస్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కోఆర్డినేటర్లు డాక్టర్ కొండారెడ్డి, డాక్టర్ సిహెచ్. రత్నకుమారి, మేనేజ్ మెంట్ విభాగం అధిపతి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, పిఆర్ఓ డాక్టర్ జి. తిరుపతి రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్యకర్తకు కష్టం వస్తే..అండగా నిలుస్తా..

**పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి**

**వికలాంగ టీడీపీ కార్యకర్తకు సొంత నిధులతో స్కూటర్ అందజేత**

**'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో శివకృష్ణకు వాహనం బహూకరణ**



**వేముల మన జనప్రగతి ఆగస్టు 10:-** పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న కార్యకర్తల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బి.టెక్ రవి) అన్నారు. వేముల మండలం పెర్నపాడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త దేవగాని శివకృష్ణకు తన సొంత నిధులతో స్కూటర్‌ను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.వేముల మండలం గొల్లల గూడూరు గ్రామంలో నిర్వహించిన 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో శివకృష్ణకు స్కూటర్‌ను బహూకరించారు. టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బ్రహ్మయ్య, గ్రామ సీనియర్ నాయకుడు ఎద్దుల రవిశంకర్ రెడ్డి సమక్షంలో బి.టెక్ రవి వాహనాన్ని అందించారు.వికలాంగుడైన శివకృష్ణ టీడీపీపై ఉన్న అభిమానంతో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న ఆయన పరిస్థితిని తెలుసుకున్న బి.టెక్ రవి సొంత నిధులతో స్కూటర్‌ను సమకూర్చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను కుటుంబ సభ్యుడిగా భావిస్తామని తెలిపారు. కార్యకర్తలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడం నాయకత్వ బాధ్యత అని పేర్కొన్నారు. శివకృష్ణకు స్కూటర్ అందజేసిన బి.టెక్ రవి చర్యపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.నాయకుడు కార్యకర్తల మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచిందని పేర్కొన్నారు.

# ప్లాస్టిక్ రహిత ప్రొద్దుటూరే లక్ష్యం

**- 10 వేల మందితో స్వచ్ఛ సంకల్ప దీక్ష ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి**



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి ఆగస్టు 10:-** ప్రొద్దుటూరును ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. సోమవారం ప్రొద్దుటూరు పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన 'స్వచ్ఛ సంకల్ప దీక్ష ప్లాస్టిక్ రహిత ప్రొద్దుటూరు' అడ్వైజరీ కమిటీ విస్తృత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఈ నెల 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవం నాటికి ప్రొద్దుటూరును ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చే దిశగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన ప్రొద్దుటూరును నిర్మించుకోవచ్చన్నారు. ఆగస్టు 15న అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో 10 వేల మందితో స్వచ్ఛ సంకల్ప దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్లాస్టిక్ రహిత ప్రొద్దుటూరు కోసం తమ సంకల్పాన్ని చాటాలని కోరారు.స్వచ్ఛత విషయంలో ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించేందుకు అవసరమైన చర్యలను సమన్వయంతో చేపట్టాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్ ముక్తియార్, మున్సిపల్ కమిషనర్ తూతిక శ్రీనివాస్ విశ్వనాథం, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ శ్రీనివాసాచారి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఈవీ సుధాకర్ రెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి కోనేటి ప్రదీప్ రెడ్డి, జనసేన నాయకుడు సుంకర మురళి తదితర కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏసీబీ ఇన్‌స్పెక్టర్,ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో మోసాలు

**ముగ్గురు నిందితుల అరెస్ట్**

**పులివెందుల అర్బన్ సీఐ శ్రీరామ్**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 10:** ఏసీబీ ఇన్స్పెక్టర్‌గా నటిస్తూ బెదిరింపులకు దిగడంతో పాటు,ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి నిరుద్యోగుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసి మోసానికి పాల్పడిన ముగ్గురు నిందితులను పులివెందుల పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ వివరాలను పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అర్బన్ సీఐ కే.శ్రీరామ్,అర్బన్ ఎస్ఐ ఎల్.తిమోతిలతో కలిసి వెల్లడించారు.వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్పీ నచ్చికేత్ విశ్వనాథ్,ఐపీస్ ఆదేశాల మేరకు,పులివెందుల ఎస్డిపిఓ బి.మురళి నాయక్ ఉత్తర్వుల ప్రకారం చేపట్టిన తనిఖీలలో ఈ అరెస్టులు చేసినట్లు సీఐ తెలిపారు. **మొదటి కేసు (క్రైమ్ నం: 316/2022) వివరాలు** తెలంగాణలోని కరీంనగర్ జిల్లా వీణవంక మండలానికి చెందిన పట్టి శ్రీనివాసరెడ్డి (44) అనే వ్యక్తి తాను విజయవాడకు చెందిన ఏసీబీ ఇన్స్పెక్టర్‌గా పరిచయం చేసుకున్నాడు.బ్రాహ్మణపల్లి విఆర్ఓ అంబకపల్లి చిన్న మునయ్యను బెదిరించి,ఆయనపై హెడ్ ఆఫీస్ నుండి పిటిషన్లు ఉన్నాయని భయభ్రాంతులకు గురిచేసి ఫోన్‌పే ద్వారా రూ.40,000 వసూలు చేశాడు.ఈ నిందితుడిపై గతంలో హన్మకొండ,జమ్మికుంట, కమలాపూర్,వరంగల్ కేయు మరియు యెరుగట్ల పోలీస్ స్టేషన్లలో పలు నేరపూరిత కేసులు నమోదు కావడమే కాక,అతనిపై రౌడీషీట్ (చీ.492) కూడా ఉందని పోలీసులు తెలిపారు. అలాగే,ఇదే వ్యక్తి మరో అమాయకుడికి సీబీఐ పోలీస్ ఆఫీసర్‌గా పరిచయం చేసుకుని, అతనికి వాట్సాప్‌లో నకిలీ ఆఫర్ లెటర్ పంపి దాదాపు రూ. 1,62,83,000/- వసూలు చేసి మోసగించినట్లు విచారణలో తేలింది.రౌలపురం క్రాస్ రోడ్డు వద్ద నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.**రెండవ కేసు (క్రైమ్ నం: 383/2025) వివరాలు:** రైల్వేలో టిటిఈ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి రూ. 14,00,000/- వసూలు చేసి మోసానికి పాల్పడిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. దేపూరి సందీప్ (29) - గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, కొత్తరెడ్డిపాలెం గ్రామం. కొల్లూరు రాజా అన్నపూర్ణ స్వప్న (47) - శ్రీకాకుళం టౌన్, ప్రస్తుతం సైబరాబాద్ సుచిత్ర ఎన్‌క్లేవ్, హైదరాబాద్ నివాసి.ఈ నిందితులు పులివెందుల మండలానికి చెందిన హరి వర్ధన్ రెడ్డి అనే వ్యక్తిని ఉద్యోగం పేరిట మోసం చేశారని సీఐ శ్రీరామ్ వివరించారు.నిందితులను అరెస్ట్ చేసి పులివెందుల కోర్టుకు రిమాండ్ నిమిత్తం పంపినట్లు తెలిపారు.ఎక్కడ కూడా డిజిటల్ అరెస్టులు ఉండవని,ఎవరైనా ఆన్‌లైన్ డేటింగ్,పార్ట్‌టైమ్ జాబ్స్, రూమ్ షేరింగ్,ఫేస్ బుక్ లైక్/రివ్యూ టాస్క్‌ల పేరుతో మెసేజ్‌లు లేదా కాల్స్ చేస్తే అప్రమత్తంగా ఉండాలని సీఐ శ్రీరామ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అటువంటి వ్యామోహంలో పడి డబ్బులు పోగొట్టుకోవద్దని హెచ్చరించారు.

# కడపలో దారుణం... కుమార్తె, తల్లిని హత్య చేసిన తండ్రి

**- వదినపై హత్యాయత్నం.. నిందితుడి అరెస్ట్**



**కడప,మన జనప్రగతి ఆగస్టు 10:-** కడప నగరంలో కుమార్తె హారిక (22), తల్లి ఓబులమ్మను హత్య చేసిన నిందితుడు చెవిటివాండ్ల బాబును పోలీసులు అరెస్ట్ చేశారు. అలాగే తన వదిన అయ్యవారమ్మపై హత్యాయత్నానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కేసు వివరాలను జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ వెల్లడించారు.పోలీసుల వివరాల ప్రకారం హారిక రాజంపేటలోని అన్నమాచార్య కళాశాలలో బీటెక్ చదువుతోంది. ఓ యువకుడితో ప్రేమ వ్యవహారం, ఫోన్‌లో మాట్లాడటంతో ఆమె చదువును నిర్లక్ష్యం చేస్తోందని బాబు ఆగ్రహం పెంచుకున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 3న ఇంట్లో ఎవరూ లేని సమయంలో రోకలితో కొట్టి హారికను హత్య చేసినట్లు నిందితుడు విచారణలో వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.అనంతరం వనిపెంటకు వెళ్లి తల్లి ఓబులమ్మను తన వెంట తీసుకెళ్లి సిద్ధవటం మండలం మాచుపల్లె పొలాల వద్ద అదే రోజు రాత్రి హత్య చేసినట్లు పేర్కొన్నారు. ఆ తర్వాత కొత్తపల్లెలో నివసిస్తున్న వదిన అయ్యవారమ్మను హత్య చేసేందుకు ప్రయత్నించగా, ఆమె తప్పించుకుని కేకలు వేయడంతో నిందితుడు పరారైనట్లు తెలిపారు.నిందితుడి కదలికలను రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ పోలీసింగ్‌లో భాగంగా ఏర్పాటు చేసిన , ఆర్టిజిఎస్ సీసీటీవీ -360 ద్వారా గుర్తించిన పోలీసులు, రిమ్స్, ఒంటిమిట్ట పోలీసుల సహకారంతో అతడిని అరెస్ట్ చేశారు.నిందితుడి నుంచి మూడు మొబైల్ ఫోన్లు, ఒక మోటార్‌సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. కేసుకు సంబంధించి రిమ్స్, సిద్ధవటం పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# నేడు ద్విచక్ర వాహనాల బహిరంగ వేలం



**బొమ్మనహాల్ మన జనప్రగతి ఆగస్టు 10:** బొమ్మనహాల్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ నేరాలకు సంబంధించి పట్టుబడిన 07 ద్విచక్ర వాహనాలకు నేడు బహిరంగ వేలం నిర్వహించ నున్నట్లు సబ్ ఇన్స్పెక్టర్ నబిరసూల్ తెలిపారు,స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉదయం 11 గంటలకు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో,అనంతపురం ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో వేలం జరుగుతుందని పేర్కొన్నారు, ఆసక్తి ఉన్న వారు రూ.1,000 ఎంట్రీ రుసుము చెల్లించి,ఆధార్ కార్డుతో వేలంలో పాల్గొనవచ్చని సబ్ ఇన్స్పెక్టర్ నబిరసూల్ తెలిపారు..

# ఉనికి కోసమే వైకాపా అధర్మ పోరాటం: బీజేపీ నేత గాలి హరిప్రసాద్



**వేంపల్లి మన జనప్రగతి ఆగస్టు 10:-** రాష్ట్రంలో ఉనికిని కాపాడుకునేందుకే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డీఎస్సీ అంశంపై అనవసర రాద్ధాంతం చేస్తోందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ విమర్శించారు.డీఎస్సీ-2025లో స్పోర్ట్స్ కోటా అక్రమాలు జరిగాయని వైకాపా చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు ఉంటే ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. అవకతవకలు రుజువైతే కూటమి ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుందని అన్నారు.డీఎస్సీని రద్దు చేస్తామని వైకాపా అధినేత జగన్ ప్రకటించడం వల్ల కష్టపడి ఉద్యోగాలు సాధించిన 16 వేల మంది కుటుంబాలు నష్టపోయే పరిస్థితి వస్తుందని హరిప్రసాద్ పేర్కొన్నారు. ఉపాధ్యాయ కుటుంబాల భవిష్యత్తుతో రాజకీయాలు చేయడం తగదన్నారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు లక్ష్మిరెడ్డి, రామచంద్రారెడ్డి, పుష్పలత నాయక్, ఎర్రబోయిన రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174